నమస్తే తెలంగాణ
సూర్యాపేట

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 16°

మంగళవారం 2, జనవరి 2018 | ntnews.com | ntsuryapet.com | పేజీలు 16



జిల్లా కేంద్రంలో మంత్రి జగదీష్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎస్పీ ప్రకాష్‌జాదవ్

తెగ తాగేశారు!

14 లో..

- ఒక్క రోజు ఖర్చు రూ.9 కోట్లకుపైనే..
- కిక్కుకు రూ.7.86, తిండికి రూ.1.5 కోట్లు
- ఏటా పెరుగుతున్న వైనం



న్యూ ఇయర్ వేడుకలు ఫుల్ జోష్‌గా సాగాయి. డిసెంబర్ 31న విందు, వినోదాలకు జిల్లావాసులు భారీగా ఖర్చు చేశారు. ఒక్కరోజే రూ.7.86 కోట్ల మద్యం తాగగా..ఇక తిండి కోసం రూ. 1.50 కోట్లకుపైనే వెచ్చించారు. మొత్తంమీద కొత్త సంవత్సరానికి జిల్లావ్యాప్తంగా రూ.9 కోట్లు మింగేశారు..ఇది గతేడాది కంటే రెట్టింపయ్యింది. గత సంవత్సరం 3.45కోట్ల మద్యం అమ్మకాలు జరగగా..ఈసారి 7.86 కోట్లకు చేరింది.

– సూర్యాపేట, నమస్తే తెలంగాణ ప్రతినిధి

డిసెంబర్ 31మద్యం విక్రయాలు(రూ.కోట్లు)	
2015	-3.35
2016	-3.45
2017	-7.86

నూతనోత్సాహం



కొత్త సంవత్సరంలోకి అడుగిడిన వేళ నూతనోత్తేజం ఉట్టిపడింది. డిసెంబర్ 31న విందు, వినోదాలతో ఆనందంగా గడిపి 2018కి ఘన స్వాగతం పలికారు. కోటి ఆశలతో ప్రణాళికలు రూపొందించుకుని..నూతన ఏడాదిలో సంతోషంగా ఉండాలని దేవాలయాలను దర్శించుకున్నారు. ఇక కేక్ కటింగులు, కొత్త సంవత్సర శుభాకాంక్షలతో జిల్లా అంతటా సందడి కనిపించింది. జిల్లా కేంద్రంలో పలు చోట్ల జరిగిన వేడుకల్లో విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు.

– లోపలి పేజీల్లో..



సూర్యాపేట రామలింగేశ్వరాలయంలో భక్తుల పూజలు

నిరంతర వెలుగులు నిరూపించాం

- రాష్ట్రంలో 24లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్
- సీఎం కేసీఆర్ ఆలోచన, దూరదృష్టి ప్రణాళికతోనే..
- లైన్‌మెన్ నుంచి సీఎండీ వరకు అందరి కృషి ఫలితమే ఇది..
- 24గంటల ఉచిత విద్యుత్‌ను ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి

16లో..

పెరిగిన ఆసరా..!

వివరాలు 14 లో..

- జిల్లాలో 1,39,229 మందికి పింఛన్
- 2017లో కొత్తగా 12,800 మందికి మంజూరు
- నెలకు రూ.14.93 కోట్లు అందిస్తున్న ప్రభుత్వం

దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్లు జిల్లాలో పెరిగాయి. నూతన జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి జిల్లాలో పింఛన్‌దారుల సంఖ్య 1,29,854 మంది ఉండగా.. డిసెంబర్-2016 నుంచి డిసెంబర్ -2017 వరకు ఈ సంఖ్య 1,39,229కు చేరింది. కొత్తగా 12,800 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. నిరుపేదలకు ఆసరా ఇచ్చేందుకు ప్రతి నెల ప్రభుత్వం రూ.14.93 కోట్లు వెచ్చిస్తున్నది. అర్హులైన లబ్ధిదారులను ఎప్పటికప్పుడు జాబితాలో నమోదు చేస్తుండగా పింఛన్లు తీసుకునే వారి సంఖ్య పెరుగుతూ వస్తున్నది.

– సూర్యాపేట, నమస్తే తెలంగాణ



నేరేడుచర్లలో పింఛన్ తీసుకుంటున్న వృద్ధులు(ఫైల్)

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- దశల వారీగా పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు
- డబుల్ బెడ్రూం ఇండ్ల శంకుస్థాపనలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



తుమ్మల పెన్‌పహాడ్ కృష్ణ సముద్రంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమని, దశలవారీగా ఆ కల నెరవేరుతుందని విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆత్మకూర్.ఎస్ మండల తుమ్మలపెన్‌పహాడ్ ఆవాసం కృష్ణ సముద్రంలో రూ.3.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 60 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.

–ఆత్మకూర్.ఎస్

వివరాలు 16లో...

క్రైం ఖబర్

పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు

ఎస్పీ	ప్రకాష్‌జాదవ్	8332901100
ఎస్పీ	కంట్రోల్ రూం నెంబర్	918684224100
ఏఎస్పీ	షేక్ ఇస్మాయిల్	9440795601
నాగేశ్వర్‌రావు	సూర్యాపేట డీఎస్పీ	9440795624
రమణారెడ్డి	డీఎస్పీ కోదాడ	8332902421
డి.శ్రీనివాస్ (సూర్యాపేట)	ఎక్సైజ్ సూపరింటెండెంట్	9440902638
శివశంకర్	సీఐ సూర్యాపేట టౌన్	9440795627
ప్రవీణ్‌రెడ్డి	సీఐ సూర్యాపేటరూరల్	9440795625
శీనయ్య	సీఐ తుంగతుర్తి	9440795696
రజితారెడ్డి	సీఐ కోదాడ	9440795653
జి.రవి	సీఐ కోదాడరూరల్	9440635632
నర్సింహారెడ్డి	సీఐ హుజూర్‌నగర్	9440795697

తక్షణ పోలీస్ సాయానికి 100కు డయల్ చేయండి

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

కుడకుడరోడ్డు : భర్త దూరంగా ఉంటున్నాడని మనస్తాపం చెంది గన్నేరు పప్పు తిని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూర్యాపేట జిల్లాకేంద్రంలోని తాళ్ల గడ్డలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్ల గడ్డకు చెందిన ఆకుల అనూష(20) టీటీసీ చివరి సంవత్సరం చదువుతుంది. గత 9నెలల క్రితం తన దగ్గరి బంధువైన ఆకుల రమేష్‌తో వివాహం జరిగింది. మొదటి నుంచే రమేష్ ఉద్యోగరీత్యా జమ్ము కాశ్మీర్‌లో జవాన్‌గా పని చేస్తున్నాడు. భర్త దూరంగా ఉంటున్నాడని మనస్తాపం చెందిన అనూష సోమవారం గన్నేరుపప్పు తిని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు దవాఖానకు తరలించే లోపు మృతి చెందింది. మృతదేహాన్ని ఇంటికి చేర్చి జమ్ము కాశ్మీర్‌లో ఉన్న భర్తకు సమాచారం అందించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతురాలి తండ్రి పుల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపారు.

డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో 11మంది అరెస్టు

మేళ్లచెర్వు : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 11 మంది పట్టుబడ్డట్లు ఎస్‌ఐ సత్యనారాయణ సోమవారం తెలిపారు. మంగళవారం వారిని కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు తెలిపారు.

చౌటుప్పల్ రూరల్ : డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో 34మంది వాహనాదారులు పట్టుబడినట్లు చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్‌ఐ మధుసూదన్ తెలిపారు. చౌటుప్పల్ మండలవ్యాప్తంగా ఆదివారం రాత్రి 10గంటనుంచి 2.00గంటల వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 8దిచక్రవాహనాలు, 4లారీలు, 6డీసీఎంలు, 16 కార్లు పట్టుబడినట్లు ఎస్‌ఐ తెలిపారు.

దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు

చౌటుప్పల్ రూరల్ : ట్రాక్టర్ యజమానిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ నవీన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని జైకేసారం ప్రంచాయతీపరిధిలోని అస్సోనిగూడేనికి చెందిన ట్రాక్టర్ యజమాని నీళ్ల లింగస్వామి ఓ రైతు పొలం దున్నుతుండగా పక్కన ఉన్న మరో రైతు ఆకిటి నర్సింహ తన పొలం కూడా దున్నాలని కోరాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో లింగస్వామిపై నర్సింహ దాడికి పాల్పడ్డాడు. లింగస్వామి ఫిర్యాదు మేరకు నర్సింహపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు


చికిత్స పొందుతున్న నర్సింహగౌడ్

భువనగిరిరూరల్ : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రాయగిరిలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయగిరికి చెందిన జువ్వగాని నర్సింహగౌడ్ రోజు మాదిరిగానే తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. ఈ ఘటనలో నర్సింహగౌడ్‌కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ దవాఖానకి తరలించారు.

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని..

- ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య
- నిందితులకు రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న సీఐ శివరాంరెడ్డి

కొండమల్లేపల్లి : వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్యను, ప్రియుడిని పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శివరాం రెడ్డి వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీ ఏపూర్‌తండాలో గత నెల 28న రమావత్ సోమా(33) భార్య భారతి చేతిలో హత్యకు గురయ్యాడు. కాగా సోమా బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆమెను అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు. భర్త, కుమారుడితో తండాలో నివసిస్తున్న భారతి అదే తండాకు చెందిన వరుసకు బావ అయ్యే రమావత్ శివతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయాన్ని పసిగట్టిన భర్త సోమా ఆమెను పలుమార్లు మందలించాడు. దీంతో తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చాలని పన్నాగం పన్నింది. గత నెల 28న రాత్రి 8 గంటల ప్రాంతంలో మద్యం సేవించిన సోమా భార్య భారతి, కుమారుడు మహేష్‌తో గొడవపడి నిద్రపోయాడు. ఇదే అదునుగా భావించిన భారతి ప్రియుడు శివకు ఫోన్ చేసి బహిర్భూమికని వెళ్లి భర్త సోమాను చంపడానికి ప్లాన్ సిద్ధం చేసుకున్నారు. అనంతరం అర్ధరాత్రి 1 గంట సమయంలో భారతి వద్దకు వచ్చిన శివ మంచంపై నిద్రిస్తున్న సోమాను గట్టిగా గొంతును నులమగా భారతి ముఖంపై బొంతను వేసి అణచివేసింది. దీంతో ఊపిరాడక సోమా చనిపోయాడు. అనంతరం సోమా నిద్రలోనే చనిపోయినట్లు నమ్మించే ప్రయత్నం చేసింది. బంధువులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అదుపులోకి తీసుకొని విచారించగా భారతి నేరం అంగీకరించింది. పోలీసులు భారతి, శివను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిస్తున్నట్లు సీఐ తెలిపారు. కేసును చేధించిన ఐడీ పార్టీ సిబ్బంది హేమునాయక్, ప్రభాకర్, రవీందర్, నరేష్, సైదులును సీఐ అభినందించారు. కార్యక్రమంలో కొండమల్లేపల్లి, గుడిపల్లి ఎస్‌ఐలు శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఏఎస్‌ఐ హన్మంతరావు, పీసీలు శ్రీనివాస్, మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు


తాయమ్మకు బస్టాండ్‌లో చికిత్స అందిస్తున్న 108 ఈఎమ్టీ వెంకటయ్య

మిర్యాలగూడ రూరల్ : ఆర్టీసీ బస్సు కిందపడి వృద్ధురాలు కాలుకు తీవ్రగాయాలైన సంఘటన మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, డిపో సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన మజ్జిగపు తాయమ్మ బంధువుల ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్‌కు చేరుకుంది. ఈ క్రమంలో బస్సు ఎక్కేందుకు ప్రయత్నించి జారిపడింది. ఇది గుర్తించని డ్రైవర్ బస్సును వెనక్కి తీయడంతో సదరు మహిళ ఎడమ కాలుపై ముందు చక్రం ఎక్కి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో బస్టాండ్‌కు చేరుకున్న ఈఎమ్టీ వెంకటయ్య, పైలెట్ జానకిరాములు వృద్ధురాలిని చికిత్స అందించి అనంతరం ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు జక్కారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైకు.. ఒకరికి తీవ్రగాయాలు

అనంతగిరి : ఆగి ఉన్న లారీని బైకు ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని తమ్మరబండపాలెం స్టేజీ దగ్గర సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండలం శాంతినగర్‌కు చెందిన సురభి స్టాలిన్ కోదాడలోని హెయిర్‌సెలూన్‌లో పని చేస్తున్నాడు. సోమవారం పని ముగించుకొని సాయంత్రం బైకుపై శాంతినగర్‌కు వస్తున్నాడు. తమ్మరబండపాలెం స్టేజీ సమీపంలోకి రాగానే పెట్రోల్‌బంకు వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టాడు. ఈ ఘటనలో స్టాలిన్ తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు కోదాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరబాద్‌కు తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ విషయంపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.


తీవ్రంగా గాయపడ్డ స్టాలిన్

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

రాజాపేట : పురుగులమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన హైదరాబాద్‌లోని గాంధీ దవఖానలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజాపేట మండలంలోని రఘునాథపురానికి చెందిన బత్తిని పరమేశ్వర్, లక్ష్మి దంపతుల కుమారుడు బత్తిని ధనూష్‌కుమార్(14) ఆలేరు ఎవరెస్టు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. గత కొంత కాలంగా మానసికంగా బాధపడుతూ డిసెంబర్ 28న తన వ్యవసాయ బావి వద్ద పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించి కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ దవఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడు తండ్రి పరమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదె చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ బీసన్న తెలిపారు.

మృతదేహం ఆచూకీ లభ్యం

చౌటుప్పల్ రూరల్‌: గత నెల 31న మండలంలోని అంకిరెడిగూడెం పంచాయతీపరిధిలోని జిల్లెడుచెల్క చెట్ల పోదల్లో లభించిన గుర్తు తెలియని మృతదేహం ఆచూకీ లభ్యమైంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాద్ జిల్లా ఆడ్డాకుల మండలం రాచాల గ్రామానికి చెందిన కమ్మరి రాజు(32)గా పోలీసులు గుర్తించారు. ఇతను గత కొంతకాలంగా హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో వడ్రంగి పనిచేస్తూ అక్కడే నివాసముంటున్నాడు. మృతుకి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.

రెండు బైకులు ఢీ.. ఒకరు మృతి

నల్లగొండక్రైం : రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన నల్లగొండలోని హైదరాబాద్‌రోడ్డులోని లక్ష్మీగార్డెన్స్ వద్ద సోమవారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్జాలబావికి చెందిన రాపాల శ్రీను(30) బైకుపై వెళ్తుండగా మరో బైకు ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ రాములు తెలిపారు.

గడ్డివాము దగ్ధం

భువనగిరిరూరల్ : ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని అనాజీపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జనగాంస్వామి ఇంటి సమీపంలో గడ్డివాము ఉంచాడు. ఈ క్రమంలో గడ్డికి మంటలు అంటుకొని గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. రూ.20వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి


క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి


మంత్రి జగదీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, నాయకులు

- అన్ని రంగాలు అభివృద్ధిలో రాణించాలి
- 2017 మధురానుభూతులకు సంతోషంగా వీడ్కోలు
- నూతన సంవత్సర వేడుకల్లో మంత్రి జగదీష్‌రెడ్డి
- శుభాకాంక్షలు తెలిపిన వివిధ శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు,
- పలు చోట్ల కేక్ కటింగ్‌లు

కుడకుడరోడ్డు : 2017 మధురానుభూతులకు సంతోషంగా వీడ్కోలు పలుకుతూ జరిగిన అభివృద్ధిని మననం చేసుకుంటూ 2018 సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తూ అన్ని రంగాలు అభివృద్ధిలో రాణించాలని ప్రతి ఇంటి ఆనందోత్సాహాలు నిండాలని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య, విద్యా, ఉపాధ్యాయ, కుల సంఘాలు, మహిళలు, యువకులు, చిన్నారులు, కార్యకర్తలు తరలివచ్చి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి కేకులు కట్ చేయించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది సమాజానికి వెన్నుముక, అన్నదాత రైతన్న కంట ఆనందపు వెలుగులు నింపుతూ 24 గంటల విద్యుత్ ప్రారంభంతో 2018 నూతన ఏడాదికి సంచాలనాత్మకంగా స్వాగతం పలికామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ప్రతి యేటా కనీవిని ఎరుగని రీతిలో అత్యధిక నిధులతో అభివృద్ధి సాధిస్తున్నామన్నారు. గత ఏడాది మధురానుభూతులను స్మరించుకుంటూ ఈ ఏడాది మరింత అభివృద్ధి పథంలో పయనిస్తూ అన్ని రంగాల ప్రజలు సుఖశాంతులతో జీవించడమే లక్ష్యంగా ముందుకు పోదామన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం, బండ నరేందర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డిలు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ సురేంద్రమోహన్ సంబంధిత అధికారులతో కలసి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎస్పీ ప్రకాష్‌జాదవ్ జిల్లా వ్యాప్తంగా వచ్చిన పోలీసు అధికారులతో కలసి వచ్చి పుష్పగుచ్ఛం అందజేసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు పలువురు నాయకులతో కలసి పుష్పగుచ్ఛ అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్ మున్సిపల్ అధికారులతో కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. వైస్ చైర్‌పర్సన్ నేరెళ్ళ లక్ష్మి కౌన్సిలర్లతో కలసి మంత్రి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీఆర్ఎస్ జిల్లా నాయకులు కక్కిరేణి నాగయ్యగౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు తరలివచ్చి కట్కూరి గన్నారెడ్డి, శనగాని రాంబాబుగౌడ్‌ల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి డైరీ అందజేయడంతో పాటు పట్టణంలో 6వార్డుల్లో శనగాని రాంబాబుగౌడ్ యువతతో కలసి కేక్‌లు కట్ చేయించారు. మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జేసీ సంజీవరెడ్డి, ఏఎస్పీ షేక్ ఇస్మాయిల్, ఆర్డీఓ మోహన్‌రావు, డీఎస్పీలు నాగేశ్వర్‌రావు, రమణారెడ్డి, తహసీల్దార్‌లు మహ్మద్ అలీతో పాటు అన్ని మండలాల తహసీల్దార్లు జిల్లా వ్యాప్తంగా సీఐలు, ఎస్ఐలు, డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, బడుగు లింగయ్యాయాదవ్, గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, మోదుగు నాగిరెడ్డి, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, గండూరి ప్రకాష్, గోదల రంగారెడ్డి, మట్టపల్లి రాధాకృష్ణ, జంపాల శ్రీను, తూడి నర్సింహారావు, బండారు రాజా, నెమ్మాది భిక్షం, కోడి సైదులు, బూర బాలసైదులు, వాంకుడోతు వెంకన్న, నేరెళ్ల మధు, పాతి నాగిరెడ్డి, పలస వెంకన్న, అనిల్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, కౌశిక్ రెడ్డి, దశరథ, బాలాజీ, సల్మా, రాచూరి రమణలతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కౌన్సిలర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మంత్రి జగదీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం తదితరులు


మంత్రి జగదీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మైనార్టీ నాయకులు

నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అపశ్రుతి జరుగలేదు

- ఎస్పీ ప్రకాష్‌జాదవ్
- సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

కుడకుడరోడ్డు : 2017కు వీడ్కోలు, 2018 స్వాగతం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన వేడుకల్లో పోలీసులు చేపట్టిన ముందస్తు చర్యల వల్ల ఎలాంటి అపశృతులు జరగ లేదని ఎస్పీ ప్రకాష్‌జాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31న రాత్రి 11గంటల నుంచి 3గంటల వరకు సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ పట్టణాల్లో ప్రత్యేక బృందాలు తిరుగుతూ ఎన్‌హెచ్ 65పై స్వయంగా పెట్రోలింగ్ నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 35చోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్, 58 పికెట్స్, 64 పెట్రోలింగ్ టీమ్స్‌లతో గట్టి భద్రత ఏర్పాటు చేశామన్నారు. వేడుకలు ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన సిబ్బందికి, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు

పోలీస్ సిబ్బందికి రివార్డ్స్ అందజేసిన జిల్లా ఎస్పీ

కుడకుడ రోడ్డు : ఈ నెల 5న సూర్యాపేటలో తూనికల కొలతల కార్యాలయం తగలబెట్టిన కేసును చేధించిన సూర్యాపేట పోలీసు సిబ్బందికి, గడిసిన ఏడాదిలో కేసుల దర్యాప్తు, దొంగతనం కేసుల పట్టివేత, ప్రాపర్టీ రికవరీ తదితరాల్లో ఉత్తమంగా కృషి చేసి పోలీసు సిబ్బందికి, అధికారులకు ఎస్పీ ప్రకాష్‌జాదవ్ నూతన సంవత్సరం సందర్భంగా రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కృత నిశ్చయం, సాధించాలనే తపన, కష్టపడేతత్వం ప్రతి ఒక్కరిలో ఉండాలని అప్పుడే విజయం వరిస్తుందని అలాంటి వారే అధికారుల మన్ననలు, రివార్డులు పొందుతారన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపేవారిని ప్రోత్సహించడం కోసం రికార్డులు ఎల్లప్పులు అందజేస్తామన్నారు. రివార్డులు అందుకున్న వారిలో నజీరుద్దీన్(ఎస్ఐ కోదా డ), బాసిత్(ఎస్ఐ సూర్యాపేటటౌన్), డేవినయిల్‌కుమార్(ఎస్ఐ, సూర్యాపేటటౌన్), విద్యాసాగర్(ఏఎస్ఐ, సూర్యాపేటటౌన్), కుశలవ(ఏఎస్ఐ, సూర్యాపేటటౌన్), వెంకన్న(హెచ్‌సి సూర్యాపేటటౌన్), మనోహరచారి (పీసీ కోదాడటౌన్), రామారావు (పీసీ కోదాడ), మనోహర్(పీసీ హుజూర్‌నగర్), శ్రీను(పీసీ అనంతగిరి), శ్రీనివాస్(పీసీ చిలుకూరు), వెంకటేశ్వర్లు(పీసీ మఠంపల్లి), శ్రీనివాస్‌చారి(పీసీ గరిడేపల్లి), నరసింహారావు(పీసీ కోదాడటౌన్), కరుణాకర్(పీసీ సూర్యాపేటటౌన్), కృష్ణయ్య (పీసీ సూర్యాపేటటౌన్), శ్రీనివాస్(పీసీ సూర్యాపేటటౌన్), యాదగిరి (పీసీ సూర్యాపేటటౌన్), సుధాకర్(పీసీ సూర్యాపేటటౌన్), దయాకర్(పీసీ సూర్యాపేటటౌన్), సైదులు(పీసీ సూర్యాపేటటౌన్), రాజు(పీసీ సూర్యాపేటటౌన్)లు ఉన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- కేక్ కట్ చేసిన కలెక్టర్ సురేంద్రమోహన్


నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్

సూర్యాపేట, నమస్తే తెలంగాణ: 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలను కలెక్టరేట్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. సోమ వారం కలెక్టరేట్‌లోని నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ సురేంద్రమోహన్ కేక్ కట్ చేసి జేసీ సంజీవరెడ్డికి తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా లోని పలువురు ఉన్నత అధికారులు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ సురేంద్రమోహన్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకుళ్లేందుకు ఉద్యోగులు కొత్త ఉత్సహంతో పనిచేయాలని కోరారు. గడిచిన సంవత్సరం అనుభవాలు.. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జా యింట్ కలెక్టర్ సంజీవరెడ్డి, ఎస్పీ ప్రకాష్‌జాదవ్, డీఆర్వో యాదిరెడ్డి, అడిషనల్ ఎస్పీ ఇస్మాయిల్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీఎంహెచ్ఓ తండు మురళీమోహన్, సూర్యాపేట ఆర్డీఓ మోహన్‌రావు, కోదాడ ఆర్డీఓ భిక్షానాయక్, డీఎస్పీ నాగేశ్వరరావులతోపాటు పలు మండలాల తహసీల్దార్లు, వైద్య శాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బందిలతోపాటు వివిధ శాఖల ఉన్నత అధికారులు ఉన్నారు.


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ ప్రకాష్‌జాదవ్

సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక


ఓరుగంటి రమా


రాజశేఖర్


సైదులు

కోదాడ టౌన్ : కోదాడ వాసవీ కపుల్స్ క్లబ్ అధ్యక్షురాలు ఓరుగంటి రమా, ఉపాధ్యాయుడు, మానసిక విశ్లేషకుడు చారుగండ్ల రాజశేఖర్, సూక్ష్మకళాకారుడు తమల పాకులు సైదులుకు సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికైనట్లు సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. రమా మహిళలకు స్వయం సంవృద్ధి, మానసిక వికలాంగులుకు దుస్తులు, పుస్త కాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేసినందుకు, రాజశేఖర్‌కు విజయీభవ ట్రస్టు ద్వారా వ్యక్తిత్వ వికాసం, గ్రామీణ పాఠశాలలో భౌతిక వసతులు ఏర్పాటు, విద్యారంగం అభివృద్ధికి స్వచ్ఛందంగా కృషి చేసినందుకు, సైదులు అతి చిన్న వస్తు వులపై త న ప్రతిభ కనబర్చినందుకు అవార్డులు ప్రకటించినట్ల పేర్కొన్నారు. ఈ నెల 3 న హన్మకొండ టౌన్‌లో అంబేద్కర్ భవన్ ఆడిటోరియంలో ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

సర్వీస్ రోడ్డు దిగని బస్సులు

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, విద్యార్థులు
- వృథాగా బస్సు షెల్టర్


దొరకుంట హైవేపైన బస్సుకోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు,


జాతీయ రహదారిపై ఆర్డినరీ బస్సు

కోదాడ రూరల్: కోదాడ మండలంలో హైదరాబాద్-విజయవాడ జాతీ య రహదారి వెంట ఉన్న గ్రామాల్లోకి సర్వీసు రోడ్లను ఏర్పాటు చేసి బస్సులు నిలపడానికి షెల్టర్లు ఏర్పాటు చేసింది. వాటిలో బస్సులు రావాలనే నిబంధన ఉన్న దానిని ఎవరూ పట్టించుకోవడం లేదు. మండలంలో ని దొరకుంట, నల్లబండగూడెం, మంగళితండా, రామాపురం క్రాస్ రోడ్డు స్టేజీలు ఉన్నాయి. ఆ యా గ్రామాల నుంచి విద్యార్థులు, గ్రామస్తులు నిత్యం కోదాడ పట్టణానికి వచ్చి వెళ్తుంటారు. జగ్గయ్యపేట, కోదాడ నడుమ తిరుగే బస్సులు సర్వీసు రోడ్డులోకి రాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.

అసలే ఎక్స్‌ప్రెస్ హైవే..

విజయవాడ-హైదరాబాద్ నగరాలను కలుపు 69వ జాతీయ రహదారి ఎక్స్‌ప్రెస్ హైవే. ఈ రహదారి మీదుగా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వాయువేగంతో ప్రయాణిస్తుంటాయి. ఆర్డినరీ బస్సులు సర్వీసు రోడ్డుకు రాకపోవడంతో దొరకుంట, నల్లబండగూడెం, మంగళితండా, రామాపురం స్టేజీల వద్ద గ్రామస్తులు, విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని హైవేపై బస్సు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి.

పట్టించుకోని ఆర్టీసీ అధికారులు..

కోదాడ, ఆంధ్ర రాష్ట్రంలోని జగ్గయ్యపేటకు చెందిన డిపోలు ఈ గ్రామాల మీదుగా నిత్యం ప్ర యాణిస్తుంటాయి. ఆయా గ్రామాల సర్వీసురోడ్డులోకి బస్సులు రాకపోవడంతో జాతీయ రహదారిపైకి వెళ్లవలసిన పరిస్థితి. దీంతో రోడ్డు దాటున్నప్పుడు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం దోళనలు వ్యక్తం చేస్తున్నారు. సర్వీసు రోడ్డులో బస్సులు నడపాలని ఎన్ని మార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదు.

సర్వీసురోడ్డులో బస్సులు నడపాలి



ఆర్డినరీ బస్సులను సర్వీసు రోడ్డులో నడపాలి. జాతీయ రహదారిపై బస్సు కోసం ఎదురుచూడడం విద్యార్థులకు ప్రమాదకంగా ఉంది. వేగంగా ప్ర యాణించే వాహనాలతో ప్ర మాదం పొంచి ఉన్నందున ఆర్టీసీ వారు సర్వీసు రోడ్డులో బస్సు నడిపితే విద్యార్థులకు, ప్రజలకు సురక్షితం, సఖవంతంగా ఉంటుంది.

–ఉమా, బీటెక్ విద్యార్థి

సర్వీసు రోడ్లు క్లియర్‌గా లేవు

కోదాడ జగ్గయ్యపేట రూట్‌లో కోదాడ డిపో బస్సు నడుస్తుంది. గతంలో బస్సు సర్వీసు రోడ్డులో నడిచిన ప్రస్తుతం ఆయా గ్రామాల సర్వీస్ రోడ్డుల్లో పశువులను కట్టివేయడం, పెంటకుప్పలు వేయడంతో రోడ్డు క్లియర్‌గా లేదు. దీంతో డ్రైవర్లు బస్సును కిందకు దించడం లేదు. రోడ్డు క్లియర్‌గా ఉంటే సర్వీసు రోడ్డులో బస్సులు నడుపుతాం.

–ఎన్.శ్రీనివాసరావు, కోదాడ ఆర్టీసీ డీఎం

దాతల సహకారం అభినందనీయం


అన్నదానంలో పాల్గొన్న దాతలు

కోదాడ రూరల్: మాలధారుల నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహణకు దాతల సహకారం అభినందనీయమని అయ్యప్పదేవాలయ కార్యదర్శి చల్లా రామూర్తి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా దేవాలయంలో మాలధారుల సోమవారం అన్నదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 62 రోజులుగా దాతల సహకారంతో నిత్యఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా దాతలను కమిటీ ఆధ్వర్యంలో శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో దా తలు డి.నారాయణరావు,సీత, యాదా వెంకటేశ్వర్లు,నీలిమ,యాదా రమేష్, విజయ, పులిపాటి వెంక ట్రా మయ్య, శారద,గుండ్లపల్లి రంగారావు, శేషమ్మ, ఆలయ కమిటీ సభ్యులు చంటి, బొలిశెట్టి కృష్ణయ్య, దంతాల నాగయ్య, సురభి నర్సయ్య, గురుస్వాములు, మాలధారులు పాల్గొన్నారు.

అవయవదానం మహాదానం : రామయ్య

భానుపురి : అవయవదానం మహాదానమని స్పందనా సేవా సంస్థ అధ్యక్షులు వనమా వెంకట రామయ్య, ఆ సంస్థ క్రియాశీలక సభ్యుడు గుండా వెంకటప్పయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో కస్తూరి బజార్‌లో నివాసం ఉంటున్న పొదిల రాములమ్మ గుండా వెంకటప్పయ్యకు అవయవదాన అంగీకార పత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నేడు అనేక మంది వివిధ దవాఖానాల్లో నేత్రాల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవయవదానంపై ఆసక్తి ఉన్న వారు ఈ నెంబర్ 9440735447కు సంప్రదించాలని కోరారు.

కుమ్మరి యువసేన నూతన కమిటీ ఎన్నిక

చిలుకూరు : కుమ్మరి యువసేన నూతన కమిటీ ఎన్నిక మండలకేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డుపల్లి ఏకాంబరం మాట్లాడుగతూ కుమ్మరి కులస్తులు చేతి వృత్తులపై ఆధార పడినవారు వారు కావడం మూలానా ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. అనంతరం యువసేన నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా నరసింహారావు, వన్నాపురం అనిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చిలువేరు నర్సయ్య, చిలువే రు సతీష్, ఉడుం లక్ష్మణ్, గురువయ్య, నరేష్, అంజయ్యలు పాల్గొన్నారు.


నరసింహారావుకు కండువా కప్పుతున్న ఏకాంబరం

నేడు ప్రైవేట్ పాఠశాలల వ్యవహర్తల సమ్మేళనం

బొడ్రాయిబజార్ : రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో నేడు సూర్యాపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల వ్యవహర్తలందరితో పట్టణంలోని జీవీవీ గార్డెన్స్‌లో సాయంత్రం 4గంటలకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పులుసు వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శి మారం లింగారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల వ్యవహర్తలంతా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కోటిరెడ్డి, నాగయ్య, రమేష్, హనుమంతరావు, ప్రకాష్‌రెడ్డి, కృష్ణ, నరేష్, శ్రీనివాస్‌నాయుడు, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ మైనార్టీ డివిజన్ కన్వీనర్‌గా చాంద్‌పాష

చివ్వెంల : బీజేపీ మైనార్టీ మోర్చా సూర్యాపేట అసెంబ్లీ కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన ఎస్‌కే చాంద్‌పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చాంద్‌పాషా తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో చాంద్‌పాషా మాట్లాడుతూ ఆ సంఘం జిల్లా సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, రామగిరి నగేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలకు ప్రహరీ లేక అవస్థలు

- పాఠశాలకు ఎదుట ప్రమాదకరంగా చెరువు
- ఆవరణలో ఆటస్థలం కరువు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థినులు


గరిడేపల్లిలోని కస్తూర్బా పాఠశాల

గరిడేపల్లి : ఆర్థిక పరిస్థితులు బాగా లేక బడి మానేసిన, అసలు బడికి వెళ్లని బడీడు పిల్లలందరిని బడిలో చేర్పించి అందరిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగానే గరిడేపల్లిలో సైతం 2011లో పాఠశాలను ఏర్పాటు చేసింది. దీనిని గరిడేపల్లిలోనే అద్దెభవనంలో ప్రారంభించిన తర్వాత పాఠశాలకు సరిపడా వసతులు లేవన్న కారణంతో ఎల్‌బీనగర్‌కు పాఠశాలను మార్చారు. ఇక్కడ సైతం అద్దెభవనంలో ఒకటి, రెండు సంవత్సరాలు నడిచిన తర్వాత పాఠశాల ఆవరణ సక్రమంగా లేకపోవడంతో పాములు పాఠశాలలో చేరి ఓ విద్యార్థిని కాటు వేయడంతో అక్కడ నుంచి కొంతకాలం నేరేడుచర్లకు పాఠశాలకు మార్చారు. తదుపరి రూ.1.25కోట్లతో గరిడేపల్లిలో కల్మల్ చెర్వుకు వెళ్లే రోడ్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరువలో నూతన భవనాన్ని నిర్మించి 2014 జూన్‌లో ప్రారంభించారు. కానీ పాఠశాలకు చుట్టూ పిల్లర్లను మాత్రమే కట్టించి ప్రహరీని ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థినులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల భవనం ఊరికి చాలా దూరంలో ఉండడానికి తోడు చుట్టూ జనావాసాలు లేకపోవడం, ఎదురుగా పెద్ద చెరువు ఉండడంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇది చాలదన్నట్లు పాఠశాలకు ఎదురుగా చెరువుకు పక్కనే గ్రామంలో చనిపోయిన వారికి దహన సంస్కారాలు నిర్వహిస్తుంటారు. దీంతో విద్యార్థినులు రాత్రి పూట హాస్టల్ గదుల్లో నుంచి బయటకు వచ్చేందుకు హడలిపోతున్నారు. ఇదిలా ఉంటే పాఠశాల ఆవరణమంతా ఎగుడుదిగుడుగా ఉండడంతో విద్యార్థినులు ఆటలు ఆడుకునే అవకాశమే లేకుండా పోయింది. పాఠశాలకు ఎడమ వైపున మట్టి దిబ్బ ఉండి దానిలో పెద్దగా ఉండే రాళ్లు ఉండడంతో విద్యార్థినులు అటువైపు వెళ్లాలంటేనే ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. విద్యార్థినుల బాదలు అర్థం చేసుకుని అధికారులు స్పందించి పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని, అలాగే పాఠశాల ఆవరణలో మట్టి పోయించి సమతలంగా చేసి ఆటలు ఆడుకునేందుకు అనువుగా మార్చాలని పలువురు విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.


పాఠశాలకు ముందు ప్రమాదకరంగా ఉన్న చెరువు


పాఠశాల ప్రహరీ కోసం కట్టి వదిలేసిన ఫిల్లర్లు

ప్రహరీ లేక ఇబ్బందులు



పాఠశాలకు చుట్టూ ప్రహరీ లేక ఇబ్బందులు పడుతున్నాం. అసలే బడి ఊరికి బయట ఉంది. దీని తోడు పాఠశాలకు ఎదురుగా ఉన్న చెరువుకు పక్కన గ్రామంలో మరణించిన వారిని కాలబెడుతుండడంతో హాస్టల్ గదుల నుంచి రాత్రి పూట బయటకు రావాలంటేనే భయమేస్తుంది. అధికారులు స్పందించి వెంటనే చుట్టూ ప్రహరీ కట్టిస్తే ఇబ్బందులు తొలగతాయి.

– కె.శృతి, పదో తరగతి విద్యార్థిని

ఆటస్థలం ఏర్పాటు చేయాలి



పాఠశాల ఆవరణను చదును చేసి ఆటస్థలం ఏర్పాటు చేయాలి. ఆవరణ ఎగుడుదిగుడుగా ఉంది. దీంతో ఆటలు ఆడే అవకాశం లేదు. మా స్నేహితుల్లో చాలా మందికి ఆటలు ఆడాలని ఉన్నా తమ ఇష్టాలను చంపుకుని ఉంటున్నారు. అధికారులు మా బాధలను అర్థం చేసుకుని పాఠశాల ఆవరణలో మట్టి పోయించి చదునుగా చేసి ఆటలు ఆడుకునేందుకు అనుకూలంగా మార్చాలి.

– సీహెచ్ సిరివల్లి, విద్యార్థిని

పల్లెల్లో 'పంచాయతీ' వేడి..

- **త్వరలో తొలగనున్న సర్పంచుల బాధ్యతలు**
- **పంచాయతీ ఎన్నికలపై ఆశావాహుల గురి**


ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు(ఫైల్)

మఠంపల్లి : స్థానిక సంస్థల ఎన్నికలను గడువుకు ముందుగానే నిర్వహిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించినప్పటి నుంచి ఏ గ్రామంలో చూసినా పంచాయతీ ఎన్నికలపైనే చర్చ. 2019లో సార్వత్రిక ఎన్నికలకు ముందే స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. ఎన్నికల కమిషన్ ఎప్పుడు పచ్చజెండా ఊపినా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియ ఏమంతా సులువుకాదని అధికార వర్గాలు అంటున్నాయి. ఓటర్ల జాబితా తయారీ, రిజర్వేషన్ల ఖరారు, పోలింగ్‌బూత్‌లు, ఎన్నికల యంత్రాంగం నియామకం తదితర అధికారుల ముందున్న అంశాలు. ఇవ్వన్నీ సజావుగా సాగితేనే ప్రభుత్వం అనుకున్న సమయానికి ఎన్నికలు జరుగుతాయని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

2018లో ముగియనున్న సర్పంచుల పదవీకాలం..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే 2013లో జులైలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన వారు ఆగస్టులో పదవీబాధ్యతలు స్వీకరించారు. వారి పదవీకాలం 2018 ఆగస్టుతో ముగియనుంది. ఈ ఎన్నికల నేపథ్యంలో అర్నెల్ల ముందుగానే సర్పంచ్‌లు అధికారాలకు తెరపడుతుంది. వారి చెక్ పవర్ రద్దవుతుంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎప్పుడైనా ఎన్నికలు జరుగొచ్చు. సర్పంచ్‌ల స్థానంలో ఎన్నికలు పూర్తయ్యేవరకు అధికారులే ఇన్‌చార్జీలుగా కొనసాగుతారు.



పరీక్షలు అయ్యాకేనా..?

10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు అయ్యాక పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారనే అభిప్రాయం అధికార వర్గాల్లో వినిపిస్తోంది. అప్పటికే పరీక్షలు అయిపోయి పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటిస్తారు. ప్రతీ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌లుగా గ్రామాల్లోని పాఠశాలలను వినియోగించుకోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో 2018 ఆగస్టులో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తున్నా, ముందస్తుగా ఎన్నికలకు పోతే వేసవి సెలవుల్లో మే, జూన్‌లల్లో ఎన్నికలు జరుగొచ్చని తెలుస్తుంది.

కొత్త పంచాయతీల మాటేమిటి..?

2016 అక్టోబర్ 10 దసరా పండుగ రోజున తెలంగాణలో 21కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి. పంచాయతీ ఎన్నికలు జరిగితే జిల్లాలో మొదటివి అవుతాయి. ఇదిలా ఉండగా 500జనాభా గల తండాలను పంచాయతీలుగా గుర్తిస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనా కీలకం కానుంది.

ఆశావహులకు కొదవే లేదు...

ముందస్తుగా జరిగే పంచాయతీ ఎన్నికలపై కన్నేసిన ఆశావహులకు కొదవు లేదు. సర్పంచ్ గిరిపై కన్నేసిన ఆశావహులు ఇప్పటి నుంచే పల్లెల్లో రాజకీయాలు నడుపుతున్నారు. ఎవరికి తోచింది వారు పల్లెపట్టున ఉంటూ ఎత్తులను కదుపుతున్నారు. పార్టీ రహితంగా జరిగే ఎన్నికలైనప్పటికీ పలు రాజకీయ పార్టీల మద్దతును కూడగట్టుకోవడంలో ఇప్పటికే నిమగ్నమయ్యారు.

కొనసాగుతున్న ధనుర్మాస వేడుకలు


తోమాల సేవలో శ్రీ భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి

మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని వేంకటేశ్వర, రామాలయాలతో పాటు మండలంలోని వైష్ణవాలయాల్లో పదిహేడో రోజు సోమవారం ధనుర్మాస వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా గోదాఅమ్మ వారికి తిరుప్పావై పాశురపఠనం, అభిషేకాలు, అర్చనలు తదితర పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . వేడుకల్లో భాగంగా వేంకటేశ్వరస్వామికి తోమాలసేవను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భాను కిరణ్‌శర్మ, వేదాంతం ప్రసాదాచార్యులు, అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

కళలకు నిలయం మఠంపల్లి మండలం


ఆల్బమ్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అంజమ్మ, మండల కళాకారులు

మఠంపల్లి : మఠంపల్లి మండలం కళలకు నిలయమని ఎంపీపీ మలికంటి అంజమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తన చాంబర్‌లో జరిగిన ఆగస్టు 15న మండలస్థాయి కళాకారులకు, సాహితీవేత్తలకు ఇచ్చిన అవార్డులు, జ్ఞాపికల ఫోటో ఆల్బమ్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కళాకారులను సాహితీవేత్తలను పట్టించుకోలేదని, టీఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులైన కళాకారులందరికి పింఛన్లు అందిస్తుందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో మఠంపల్లి మండలం తెలంగాణ టైగర్ బిరుదాంకితులు పశ్యాగోపిరెడ్డి, ప్రముఖ సాహితీవేత్త, కళాకారులు, విశ్రాంత తెలుగు పండితులు సోమయాజుల లక్ష్మీనరసింహమూర్తి, మామిడి జోజి, మండల కళాకారులు కీలకపాత్ర పోషించారని అన్నారు. మండల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటి పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రంరాజు రామారావు, భద్రయ్యచారి, జోజి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య తదితర కళాకారులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాలల వ్యవహకర్తల సమ్మేళనం



మాట్లాడుతున్న ట్రస్మా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్ : రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో నేడు సూర్యాపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల వ్యవహకర్తలందరితో పట్టణంలోని జీవీవీ గార్డెన్స్‌లో సాయంత్రం 4గంటలకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పులుసు వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శి మారం లింగారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల వ్యవహర్తలంతా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కోటిరెడ్డి, నాగయ్య, రమేష్, హనుమంతరావు, ప్రకాష్‌రెడ్డి, కృష్ణ, నరేష్, శ్రీనివాస్‌నాయుడు, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాగుకు 24 గంటల విద్యుత్ హర్షణీయం

- టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు
- సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం


సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

కోదాడటౌన్ : ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించడం హర్షనీయమని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని వి ధంగా 24 గంటల విద్యుత్ అందించి రైతులను ఆదుకుంటుందన్నారు.రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ ఉండదన్నా అపోహాలకు స్వస్తి పలికారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పా లనతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే అయన లక్ష్యమని అందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, విద్యుత్ శాఖ మంత్రి జ గదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్య క్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు అంబడికర్ర శ్రీనివాస్, రాయపూడి వెంకట నారాయణ, కొక్కు లక్ష్మీనారాయణ, మదార్, సుగుణాకర్, ప్రసాద్, భాస్కర్, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చందర్‌రావు


సీఎం కేసీఆర్‌కు బొకే అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు

కోదాడ టౌన్ : మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2018 సంవత్సరంలో ప్రజలంతా బాగుండాలని ఆకాంక్షించారన్నారు. అనంతరం కోదాడ నియోజకవర్గ ప్రజలకు చందర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో పాలక్యాన్ల పంపిణీ


రైతులకు పాలక్యాన్లు అందిస్తున్న మేనేజర్ వరప్రసాద్

కోదాడ రూరల్: మండలంలోని కూచిపూడి పాడిరైతులకు సోమవారం కోదాడ ప్రాంత హెరిటేజ్ డెయిరీ ఆ ధ్వర్యంలో పాల క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ఏరియా మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు హెరిటెయిజ్ అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 200 మంది పాడి రైతులకు ఉచితంగా పాలక్యాన్లు అందించారు. కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ డి.వరప్రసాద్, పాడి రైతులు పాల్గొన్నారు.

అంతటా నయా ఆనందోత్సవం

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు కేక్ కట్ చేసిన యువత


కోదాడ టౌన్ : నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న పోలీసులు


నడిగూడెం : కేక్ కట్ చేస్తున్న నాయకులు

కోదాడటౌన్ : తీన్‌మార్ డ్యాన్స్‌లు, బాణ సంచాలు పేలుళ్లు .. యువత కేరింతలు హోరెత్తాయి. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఆదివారం అర్ధరాత్రి నియోజకర్గ ప్రజలు 2017కు వీడ్కోలు చెప్పి 2018 సంవత్సరానికి స్వాగతం పలికారు. కోదాడ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణంలో సోమవారం డివిజన్ స్థాయి పోలీసులకు మిఠాయిలు పంపిణీ చేశారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డీఎస్పీ రమణారెడ్డి, పట్టణ, గ్రామీణ సీఐలు రజితారెడ్డి, రవి, కోదాడ, చిలుకూరు,మునగాల , అనంతగిరి , మేళ్లచెర్వు, చింతలపాలెం ఎస్ఐలు, ఏఎస్ఐ లు పాల్గొన్నారు.


కోదాడ టౌన్ : ముగ్గులు వేస్తున్న మహిళలు,చిన్నారులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సైదాచారి, లక్ష్మీనారాయణ,వెంకన్న, సత్యనారాయణ, రమేష్, శ్రీనివాసచారి, సత్యం పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగువల్లులు..

పట్టణంలో మహిళలు తెల్లవారు జామునుంచే వీధుల్లో ఇళ్ల ముందు రంగులతో ముగ్గులు పరిచారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంత్సరానికి స్వాగతం చెప్తు రంగులతో ముగ్గులు వేశారు.

దుస్తుల పంపిణీ

పట్టణంలోని గుడిబండ రోడ్డులో బేతోల్ గాస్పెల్ టెంపుల్‌లో వృద్ధులకు, వితంతువులకు దుస్తుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ బీవీఎస్ ప్రసాద్, డాక్టర్ కె.జనార్దన్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

నాభిశిల కమిటీ ఆధ్వర్యంలో..

సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమంలో పార సీతయ్య, కట్టబోయిన శ్రీనివాస్‌యాదవ్, కుక్కడపు బాబు, పాలూరి సత్యనారాయణ, వేముల వెంకటేశ్వర్లు, వీరారెడ్డి పాల్గొన్నారు.

నడిగూడెంలో...

మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో దున్నా వెంకటేశ్వర్లు, దున్నా రాజు, సదాలక్ష్మి, జయమ్మ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నడిగూడెం యూత్ ఆధ్వర్యంలో..

టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గుండు విజయరామారావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిల్లంచర్ల సత్యనారాయణ, మల్లేష్, శివలింగం, దున్నా శ్యామ్, ఉపేందర్, నాగేందర్ పాల్గొన్నారు.

మోతెలో.

మోతె : మండలంలో దేవాలయాల్లో భక్తులు ప్ర త్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : టీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యాలయాల్లో వేర్వేరుగా వేడుకల్లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ప్రజలు తమ ఇంటి ముందు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమాల్లో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీరంరెడ్డి లింగారెడ్డి, సుంకర అజయ్ కుమార్, కందిబండ సత్యనారాయణ, అంజిరెడ్డి, లక్యా నాయక్, ఏనుగుల నాగేశ్వరరావు, ఎల్వీ రామయ్య, గ్రంథాలయ చైర్మన్ నల్లపాటి నాగేశ్వరరావు, సుందర్ రావు, జడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, ఎంపీటీసీలు మట్టయ్య, జిల్లా వెంకటేశ్వర్లు, పురోహితులు కందాల శ్రీనివాసాచార్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


కోదాడ టౌన్ : నాభిశిల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న సభ్యులు


మునగాల: టీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


కోదాడటౌన్ :వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న డాక్టర్ ప్రసాద్


చిలుకూరు : మండల కేంద్రంలో..

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్–2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్–1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్–1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్–2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్–3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్–1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్–3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్–4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్–సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ – బి$_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ – డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ – బి$_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చుడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్–1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్–3)

2 మార్కుల ప్రశ్నలు

1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్–1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్–2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్–1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్–6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్–2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్–4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్–1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్–1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్–1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్–1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్–5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్–3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్–1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్–2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్–2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్–1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్–1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్–5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్–1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్–5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్–2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్–1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్–3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్–2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్–5)





మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.

8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్–3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్–1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్–1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్–6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్–2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్–1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్–1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్–1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్–2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్–1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్–2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్–1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్–1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్–2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్–1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్–1)

జై కిసాన్

- నాటిన 6-8 నెలల నుంచే కాపు
- ఒక్కో చెట్టు 50-100 కిలోల దిగుబడి
- పంట సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం
- జిల్లాలో ఇప్పుడిప్పుడే సాగుకు అన్నదాత మొగ్గు

అనువైన సాగు ఆపిల్ బేర్..

ఆపిల్ బేర్.. ఇది సాధారణంగా చూడటానికి రేగు పండుకన్నా పెద్దగా ఆకుపచ్చ వర్ణంలో ఉండే తీపి దనం పండు. దీనిని తైవాన్ అపిల్ అని కూడా అంటారు. రైతు ఎలాంటి నెలమీదనైనా పండించడానికి ఎంతో సులువుగా ఉంటుంది. ఆపిల్ బేర్ సాగు చేసిన 6 నుంచి 8 నెలల నుంచే దిగుబడి చేతికి వస్తుంది. ఒకొక్క చెట్టునుంచి సంవత్సరానికి 50 నుంచి 100 కిలోల వరకు దిగుబడి పొందవచ్చు. వర్షాధారంగాను, అరుతడుల ద్వారా సాగు చేసే ఈ పంట బీడు భూముల్లో సైతం అనుకూలంగా ఉంటుంది. జిల్లాలో ఇప్పుడిప్పుడే సాగుకు రైతులు మొగ్గు చూపుతుండగా ఇప్పటి వరకు 10 హెక్టార్లలో సాగు చేశారు. పంట వేసే సమయంలో ఒక హెక్టారుకు రూ.8,400 చొప్పన ప్రభుత్వం రాయితీ ఇస్తుంది.

– సూర్యాపేట, నమస్తే తెలంగాణ



జిల్లాలోని మోతె మండలంలో చెట్లుకు కాసిన ఆపిల్ బేర్‌లను చూపిస్తున్న రైతు(ఫైల్)

ఉత్తర భారతదేశంలో ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేసే ఆపిల్ బేర్ ఇటీవల కాలంలోనే మన రాష్ట్రంలో సాగు చేస్తున్నారు. ఎలాంటి భూమిలోనైనా సాగు చేసే ఈ పంట సముద్ర మట్టం నుంచి 1000 మీటర్ల ఎత్తు వరకు గల భూముల్లో పెరుగుతుంది. అంటే తీవ్రమైన చలిని కానీ అధిక ఉష్ణోగ్రతను కానీ తట్టుకునే శక్తి ఆపిల్ బేర్ చెట్లకు ఉంటుంది. వాతావరణంలో తేమ ఎక్కువైనా కొద్ది దీని పెరుగుదలకు ఆటంకం కలుగుతుంది. గాలిలో తేమ తక్కువ గల ప్రాంతాలు సాగకు ఎంతో అనుకూలంగా ఉంటాయి. మెట్ట పరిస్థితులను సైతం తట్టుకునే శక్తి ఈ పంటకు ఉంటుంది.



ఆపిల్ బేర్ తోట

జనవరి, ఫిబ్రవరి నెలలు అనువైన నాటే సమయం

అపిల్ బేర్ సాగుకు జనవరి, ఫ్రిబ్రవరి నెలలు ఎంతో అనువైన సమయం. ముందుగా సాగుచేయాలనుకున్న భూమిని దున్నాలి. 60x60x60 సెంటీమీటర్ల గుంతలను తవ్వుకోవాలి. ఆ తవ్విన గుంతల్లో మగ్గిన పశువుల ఎరువును, 1 కిలో సింగిల్ సూపర్ పాస్ఫేట్, చెదల నుంచి రక్షణగా 50 గ్రాముల హెప్టో క్లోర్ మందుని పైమెత్తటి మట్టితో కలిపి గోతులను పూడ్చాలి. ఆతరువాత మొగ్గంట్లను గుంతల మధ్యలో అంటు భాగం భూమిపైకి ఉండేలా నాటుకోవాలి. వర్షాధారంగా పండించే తోటల్లో మొక్కకు మొక్కకు మధ్య 6 మీటర్లు వరుసల మధ్య దూరం 6 మీటర్లు ఉండేలా చూసుకోవాలి. నీటి వసతి ఉన్న తోటల్లో మొక్కకు మొక్కకు మధ్య 8 మీటర్ల వరుసల దూరం 8మీ. ఉండేలా చూసుకోవాలి.

నీటి యాజమాన్య పద్ధతి

అపిల్ బేర్ సాగు చేయడంలో నీటి యాజమాన్య పద్ధతి చాలా కీలకం. వర్షాధారంగా సాగు చేసేటప్పుడు కుండ పద్ధతిలో నీరు పెట్టాలి. 20 లీటర్ల నీరు పట్టే కుండలు లేదా కడవలను డ్రిప్ సర్కిల్లో భూమిలో పాతి పెట్టాలి. కుండలను ప్రతి చెట్టుకు అమర్చాలి. కుండకు కింద బాగాన చిన్న రధ్రం చేసి ఆ రంధ్రంలో గుడ్డ ఒత్తిని అమర్చి కుండ నిండా నీరు పోయాలి. నీరు ఆవిరి కాకుండా పైన మూత పెట్టాలి. ఇలా చేయడం వలన తక్కువ నీటితో తక్కువ ఖర్చుతో ఎక్కువ చెట్లను బతికించవచ్చు. నీటి వసతి ఉన్నప్పుడు డ్రిప్ విధానంలో నీటిని పారించడం ద్వారా 50-60 శాతం నీరు ఆదా అవుతుంది. అంతే కాకుండా 20-30 శాతం ఎరువులు ఆదా అవుతాయి, పూత దశలో ఉన్నప్పుడు నీరు ఎక్కువగా పెట్టరాదు. అలా పెట్టడం వల్ల పూత రాలుతుంది. కాయలు పెరిగే దశలో నీటి వసతి కల్పించాలి. వేరుశనగ పొట్టు లేదా ప్లాస్టిక్‌తో కూడా మల్చింగ్ చేయవచ్చు. దీని వల్ల మొక్క భూమిలో ఉండే తేమను అవిరి కాకుండా నివారించవచ్చు.

చెట్టు పెరిగే దశలో కత్తిరింపులు

వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. కాండం నిటారుగా పెరిగేందుకు నాలుగు వైపులా కర్రపాతి ఊతమిచ్చి.. 1 మీటరు పెరిగిన తరువాత 4-5 కొమ్మలు నాలుగు వైపులా పెరిగేలా చూడాలి. పెరిగిన చెట్లను ప్రతి సంవత్సరం తప్పక ఏప్రిల్ మాసంలో కత్తిరింపులు చేయాలి. ప్రతి కొమ్మ 15-20 కణుపుల నుంచి కత్తిరించాలి. కత్తిరింపులకు ముందు 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఇలా చేయడం ద్వారా మొగ్గంట్లు త్వరగా చిగురిస్తాయి. కత్తిరింపు అయిన తర్వాత కాఫర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి కత్తిరించిన కొమ్మల చివర్లపై పిచికారీ చేయాలి.

నీటిలో కరిగే ఎరువులను వాడాలి

ఫర్టిగేషన్ విధానంలో నీటిలో కరిగే ఎరువులను వాడాలి. ఇచ్చే ఎరువును పంటకాలంలో విభజించుకొని వారానికి లేదా 10 రోజులకోసారి అవసరాన్ని బట్టి నీటి ద్వారా ఇవ్వాలి. దీని కొరకు మొదటగా ఒక గంట డ్రిప్ ద్వారా నీటిని పారించి తరువాత ఎరువులను డ్రిప్ ద్వారా పంపించాలి. తర్వాత మళ్లీ ఒక అరగంట నీటిని డ్రిప్ ద్వారా పంపించాలి. ఇలా ఫెర్టిగేషన్ ద్వారా ఎరువుల ద్వారా ఎరువుల ఆదా అవడమే కాకుండా మంచి నాణ్యమైన పండ్లు అధిక దిగుబడులు పొందవచ్చు.

అధిక లాభాలు

అపిల్ బేర్ సాగు చేసిన తరువాత 6-8 నెలల్లో కాపు వస్తుంది. సరైన యాజమాన్య పద్ధతి పాటిస్తే సంవత్సరానికి రెండుసార్లు పంటను పొందవచ్చు. మొదటి సంవత్సరంలో చెట్టుకు సరాసరి 20-25 కిలోల దిగుబడి వస్తుంది. ఆతరువాత సంవత్సరం నుంచి చెట్టుకు 50-100 కిలోల వరకు దిగుబడి వస్తుంది. ఈ చెట్టుకు ముళ్లు ఉండవు. కోతలకు అనువుగా ఉంటుంది. ఇది స్వతహాగా వ్యాధినిరోధక శక్తిని కలిగి ఉంటుంది. ఈ చెట్లు 40 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుంది. సంప్రదాయ రేగు కంటే ఎక్కువ ధర వస్తుంది. ఒక ఆపిల్ బేర్ పండు 50 -200 గ్రాముల బరువు ఉంటుంది. ఎక్కువ రోజులు నిల్వ ఉండే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జూన్-జులైలో పూతకు వచ్చి నవంబర్-డిసెంబర్ నెలల్లో కోతకు వస్తాయి.

ఆపిల్ బేర్ సాగుకు ప్రభుత్వం రాయితీలిస్తుంది..

అపిల్ బేర్ సాగు రైతులకు నేస్తమైన సాగు. జిల్లాలో ఇప్పటి వరకు 10 హెక్టార్లలో మాత్రమే సాగయింది. మంచి ఫలితాలు వస్తున్నాయి. దీని సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. ఒక హెక్టారుకు రూ.8400 ఇస్తుంది. డ్రిప్ ఇతర సౌకర్యాలు సైతం ప్రభుత్వ రాయితీతో పొందవచ్చు. ఒక చెట్టు సంవత్సరానికి 100 కిలోల వరకు దిగుబడిని ఇస్తుంది. సీజనల్ వారీగా వచ్చే ఈ పండుకు మార్కెట్‌లో మంచి ధర ఉంటుంది.

– శ్రీధర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, సూర్యాపేట



రైతులకు ఎంతో లాభదాయం

నేను 5 ఎకరాల్లో ఆపిల్ బేర్ సాగు చేశారు. మరో 10-15 రోజుల్లో తొలి పంట చేతికి వస్తుంది. ఇప్పుడే ఒక చెట్టుకు 25 కేజీల వరకు కాయలు కాసాయి. ఈ పంట రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంది. నీటి యాజమాన్య పద్ధతులు పాటిస్తూ చెట్టుకు పురుగులు పడకుండా చూసుకుంటే చాలు. తక్కువ ఖర్చుతో ఈ పంటను సాగు చేయవచ్చు. రెండో కాత నుంచి ఒక చెట్టుకు 50 కేజీలకు పైగా ఆపిల్‌బేర్ వస్తుంది.

– కందుల నరేంద్రనాథ్, ఆపిల్ బేర్ సాగు చేసిన రైతు



గాలికుంటు వ్యాధి ప్రమాదకరం

- వ్యాధి సోకిన పశువులు మృత్యువాత పడే అవకాశం
- ముందస్తు జాగ్రత్తలే ఉత్తమం
- అప్రమత్తంగా ఉండాలంటున్న సూచిస్తున్న అధికారులు

నేరేడుచర్ల : పశువులకు సోకే ప్రధాన వ్యాధుల్లో గాలికుంటు వాధి ఒకటి. సకాలంలో వ్యాధి లక్షణాలను గురించి నివారణ చర్యలు చేపట్టకపోతే పశువులు, వాటి పాలు తాగిన దూడలు మృత్యువాత పడే ప్రమాదముంది. ఈ వ్యాధి సోకితే పశువులు నీరసించిపోతాయి. పశుపోషకులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు. పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా ఉండడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జనవరి 13వరకు గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

వ్యాధి వ్యాప్తి ఇలా..

గాలికుంటు వ్యాధి పికోర్నా విరిడే వైరస్ ద్వారా వస్తుంది. పశువులు కలుషిత నీరు, ఆహారం తీసుకోవటం వల్ల వాధి వ్యాప్తి చెందుతుంది. అలాంటి ఆహారం, నీరు తీసుకోకుండా పశుపోషకులు చర్యలు తీసుకోవాలి.



పశువు నాలుకపై ఏర్పడిన పుండ్లు

వాధి లక్షణాలు

వ్యాధి సోకిన పశువులకు జ్వరం అధికంగా ఉంటుంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల ఫారిస్ హీట్ నుంచి 106 డిగ్రీల వరకూ కనిపిస్తున్నది. నోటిలో, నాలుకపైనా, పెదవులపైనా, చిగుళ్లలోనూ, కాలి గిట్టల మధ్యలో బొబ్బలు వస్తాయి. ఈ బొబ్బలు 24 గంటల తరువాత పగిలి పుండ్లుగా మారతాయి. ఈ వ్యాధి సోకిన జీవాలు నోటిలో ఉన్న పుండ్ల నొప్పి కారణంగా మేత తినలేవు. దీంతో పశువులు నీరసించిపోతాయి. నోటి ద్వారా లాలాజలం కారుతుంటుంది. కాలి గిట్టల్లో ఉన్న పుండ్ల వల్ల సరిగా నడవలేకపోతాయి. వ్యాధి సోకిన తరువాత పాల దిగుబడులు తగ్గుతాయి. లేత వయస్సు గల పశువులకు వ్యాప్తి చెందితే మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కొన్ని పశువుల్లో బొబ్బలు పొదుగుపైన ఏర్పడితే పొదుగు వాపునకు గురవుతుంది. వ్యాధి కారణంగా పశువుల్లో నీరసం, రక్త హీనత కనిపిస్తాయి. ఎద్దులైతే నీరసించి పని చేయలేక తూలుతూ పడిపోతాయి.



పశువుల కాలి గిట్టల్లో పుండ్లు

చికిత్స ఇలా..

నోటిలోనూ, కాలి గిట్టల మధ్యలోనూ ఏర్పడిన పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావకంతో శుభ్రంగా కడగాలి. తరువాత బోరోగ్లిసరిన్ పేస్టును పుండ్లపై రాయాలి. పెన్సిలిన్ వంటి యాంటిబయోటిక్ మందులను పశువులకు అందించాలి. హోమియోలోనూ ఈ వ్యాధి నివారణకు మందులు అందుబాటులో ఉన్నాయి. నెర్క్‌సాల్ మందు 200 పొటెన్షీ, కేంతారిఫ్ 200 పొటెన్షీ మందులను ఒక్కోకటిగా 100 పిల్స్ తీసుకుని ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో పది పది చొప్పన పశువుకి అందించాలి.

నివారణ చర్యలే ముఖ్యం

వ్యాధి సోకిన తరువాత జాగ్రత్తలు తీసుకునే దాని కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ముఖ్యం. నాలుగు నెలల వయస్సు నిండిన పశువులు, జీవాలకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలి. గేదెలు, ఆవులకు 2 మిల్లీలీటర్ల చొప్పన టీకా ఇవ్వాలి. ప్రతి ఆరు నెలలకు ఓ పర్యాయం క్రమం తప్పకుండా టీకాను వేయిస్తే పశువుకి గాలికుంటు వ్యాధి సోకకుండా ఉంటుంది. వాధి సోకిన గేదె పాలను దూడలకు తాగించకూడదు. అప్పుడే లేగ దూడలను సంరక్షించుకోవటం సాధ్యమవుతుంది. అధికారుల సలహాలు సూచనలు పాటించినప్పుడే పశువుల పెంపకం లాభదాయకుంగా ఉంటుంది.

– రవినాయక్, పశువైద్యాధికారి, నేరేడుచర్ల








సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback... vijetha.nt@gmail.com

విజేత

SENIOR INTER

INTER SPECIAL MATHS - II A

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x}) = \frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2} = N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$

where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is $M = (\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is M. D = $\frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} = \frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	$d_i = \frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} f_i\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30 - 40	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	$d_i = \frac{x_i - 65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma f_i d_i^2}{N} - \left(\frac{\Sigma f_i d_i}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$f_i \times (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma f_i(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

lues of the deviations are 3, 4, 5, 10, 2, 6, 2

riance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{\cdot 16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

andard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

The coefficients of variation of two stributions are 60 and 70 and their andard deviations are 21 and 16 spectively. Find their arithmetic ean.

l: Given coefficient of variance of first stribution is C.V = 60

e know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

efficient of variance of second stribution is C.V = 70

e know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

ONG ANSWER QUESTIONS

Find the mean deviation about the ean for the given data using step eviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6

l:

ass	fi	xi	di	fidi	$\lvert x_i$	fi

మిన్నంటిన సంబురాలు

- ఘనంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు
- పలు చోట్ల కేక్ కటింగ్
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు


హుజూర్‌నగర్ : కేక్ కట్ చేస్తున్న టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శంకరమ్మ


పాలకవీడు : జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్ పద్మావతి


పాలకవీడు : జేసీ సంజీవరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పాలకవీడు, నేరేడుచర్ల టీఎన్‌జీఓ నాయకులు

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018ను స్వాగతిస్తూ ప్రజలు, యువకులు పటాకులు పేల్చి, కేకులు కట్ చేశారు. ఉల్లాసంగా ఉత్సహంగా వీధుల్లో కేరింతలు, నృత్యాలు చేస్తూ, విందులు, వినోదాలతో ఆనందంలో మునిగి తేలారు. అదేవిధంగా సోమవారం అన్ని మండలాల్లోని స్థానిక ఆలయాల్లో భక్తులు కిటకిటలాడారు. పలు పాఠశాలల్లో సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– హుజూర్‌నగర్ నమస్తేతెలంగాణ/ నేరేడుచర్ల/ మఠంపల్లి/గరిడేపల్లి/ పాలకవీడు/చింతలపాలెం/మేళ్లచెర్వు

హుజూర్‌నగర్‌లోని టీఆర్ఎస్ కార్యాలయంలో, నగరపంచాయతీ కార్యాలయంలో, ఇందిరాసెంటర్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసోజు శంకరమ్మ, నగరపంచాయితీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ కేకులు కట్ చేశారు. నేరేడుచర్ల మండల కేంద్రంలోని కనకదుర్గ, శివాలయం, సాయిబాబ, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మఠంపల్లి మండల కేంద్రంలోని మట్టపల్లి రాజ్యలక్ష్మి సమేత లక్ష్మీనృసింహుడి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మిర్యాలగూడ అడిషనల్ డిస్టిక్ జడ్జి అజిత్‌సింహారావు నృసింహస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శ్రీరాజ్యలక్ష్మీ సమేత లక్ష్మీనృసింహుడి ఆలయంలో ఆలయ అర్చకులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భక్త కల్యాణం నిర్వహించారు. అదే విధంగా మఠంపల్లిలోని కస్తూర్బా పాఠశాలలో కేక్ కట్ చేశారు.గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు కీతవారిగూడెం, పొనుగోడు, గడ్డిపల్లి, కల్మల్‌చెర్వు గ్రామాల్లోని ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పాలకవీడులో పలు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పాలకవీడు, నేరేడుచర్ల టీఎన్‌జీఓ నాయకులు, రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్‌తో సహా జిల్లా ఉన్నతాధికారులను సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు తహసీల్దార్ పద్మావతి, ఉమ్మడి మండల టీఎన్‌జీఓ సంఘం అధ్యక్షుడు రాంరెడ్డి విలేకరులకు తెలిపారు. చింతలపాలెం మండల కేంద్రంలోని ఏసుక్రీస్తు మహిమ గల, తేజస్సు గల ప్రార్థనా మందిరంలో పాస్టర్ పెనుగొండ ప్రభుదాసు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఉమ్మడి మండల ఎంపీపీ భూక్యా ఝూమా చోక్లా నాయక్ పాల్గొని కేక్ కట్ చేశారు. మేళ్లచెర్వులోని శివాలయంలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అదే విధంగా మండల కేంద్రంలోని రేవూరు రోడ్డులో ఉన్న సిలోయం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఫాదర్ జోయల్‌రాజ్ నేతృత్వంలో వితంతువులు, వృద్ధులు, నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు.


హుజూర్‌నగర్ : నగరపంచాయతీలో కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్


నేరేడుచర్ల : కేక్‌కట్ చేస్తున్న ఎస్ఐ నరేష్


మఠంపల్లి : మిర్యాలగూడ అడిషనల్ జడ్జి అజిత్‌సింహారావును సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది


మేళ్లచెర్వు : సీలోయం చర్చిలో పేదలకు దుస్తులు అందజేస్తున్న ఫాదర్ జోయల్‌రాజ్


నేరేడుచర్ల : అంజలి పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు


గరిడేపల్లి : కీతవారిగూడెంలో పూజలు చేస్తున్న భక్తులు


గరిడేపల్లి : శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


చింతలపాలెం : చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ ఝూమా, టీఆర్ఎస్ నాయకులు

నగర పంచాయతీ అభివృద్ధికి మంత్రి జగదీష్‌రెడ్డి సహకారం మరువలేనిది


మంత్రి జగదీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నగరపంచాయతీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : నగరపంచాయతీ అభివృద్ధికి మంత్రి జగదీష్‌రెడ్డి సహకారం మరువలేనిదని నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డికి సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయతీకి ఇప్పటికే రూ.కోట్ల నిధులు మంత్రి తన కోటా నుంచి మంజూరీ చేయగా త్వరలోనే పంచాయతీ రాజ్ శాఖ నుంచి కూడా నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కౌన్సిలర్లు కంకనాల పుల్లయ్య, తేజావత్ రవి నాయక్, పిల్లి శ్రీనివాస్, నాయకులు వల్లపుదాసు కృష్ణ, చింతకాయల రాములున్నారు.

విద్యుత్ ఉద్యోగులకు స్పెషల్ ఇంక్రిమెంట్ ఇవ్వడం హర్షణీయం


మాట్లాడుతున్న మధు

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా స్పెషల్ ఇంక్రిమెంట్ ఇవ్వడం హర్షణీయమని హుజూర్‌నగర్ డివిజన్ విద్యుత్ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు వీరేపల్లి మధు అన్నారు. సోమవారం పట్టణంలోని విద్యుత్ డీఈ కార్యాలయంలో జరిగిన విద్యుత్ కార్మిక నాయకుల సమవేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు స్వచ్ఛందంగా ఆటోమేటిక్ విద్యుత్ స్టార్టర్లను తొలగించుకోవడం సంతోషకరమన్నారు. 24 గంటల విద్యుత్‌ను రైతులు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సమ్మయ్య, గిరిధర్, దొడ్డారపు జగదీష్‌కుమార్, భూతం వెంకన్న, వీరబాబు, ముత్యాలు, హఫీజ్, మహమూద్, గోపయ్య, వీరభద్రం పాల్గొన్నారు.

కార్యకర్తలతో ఉత్తమ్ ఆత్మీయ సమ్మేళనం


మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫిని ఒకే విడతలో విడుదల చేయాలన్నారు. సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, చక్రాల రఘు, హుజూర్‌నగర్, కోదాడ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

నేరేడుచర్ల : ఈనెల 3న జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. అనీల్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం యూటీఎఫ్ కార్యాలయంలో 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల సంఘం అధ్యక్షులు వెంకటనర్సయ్య, సాంబయ్య, నాగేశ్వర్‌రావు, సైదులునాయక్, శ్రీనయ్య, చల్లా వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, ఉపేందర్, సైదులు, సైదిరెడ్డి, నర్సింహారావు, సైదులు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

యాదాద్రిలో భక్తజన సందోహం



ధర్మదర్శనం క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు



ఆలయ తిరువీధుల్లో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట టౌన్ : నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని యాదాద్రి కొండ సోమవారం భక్తులతో కిక్కిరిసి పోయింది. పుష్కరిణి, కల్యాణ కట్ట, ప్రసాదాల విక్రయశాల, ఆలయ తిరు వీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు భారులు తీరారు. దర్మ దర్శనానికి 5 గంటలు, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. శ్రీవారిని సోమవారం సుమారు 30,000 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివునికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అర్చకులు స్వామివారి తీర్ధ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పాత లక్ష్మీ నరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల సందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పట్టణ పోలీసుల బృందం చర్యలు చేపట్టారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు..

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీ రాజ్‌గోపాల్‌రెడ్డి, టీఎస్ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావులు వేరువేరుగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు, అధికారులు స్వాగతం పలికి దగ్గరుండి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు.



అష్టోత్తర పూజలో పాల్గొన్న భక్తులు

సాగర్‌లో పర్యాటకుల సందడి

నాగార్జునసాగర్ : వరస సెలవుదినాలు రావడంతో సోమవారం సాగర్‌కు పర్యాటకుల తాకిడి పెరిగింది. సాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రం వద్ద నుంచి డ్యామ్‌ను చూసేందుకు ఫోటోలు దిగేందుకు పర్యాటకులు పోటీపడ్డారు. శివాలయం ఘాట్ వద్ద వెనుక జలాలు పెరగడంతో పర్యాటకులు నది తీరంలో పుట్టీల్లో విహరించి అనుభూతికి లోనయ్యారు. లాంచీస్టేషన్ వద్ద పర్యాటక సందడి కనిపించింది. నాగార్జునకొండపై చారిత్రక ఆనవాళ్లు తిలకించడం, లాంచీ ప్రయాణం మరపురాని మధురానుభూతిని మిగిల్చిందని పర్యాటకులు ఆనందరం వ్యక్తం చేశారు. పర్యాటకులు అధికంగా రావడంతో లాంచీల ద్వారా రూ.1,00,000 ఆదాయం వచ్చినట్లు పర్యాటక అధికారులు తెలిపారు. పర్యాటకులతో లాంచీస్టేషన్ ప్రాంతం, డ్యామ్ పరిసరాలు, బుద్ధవనం, హోటళ్లు కిటకిటలాడాయి.



లాంచీ స్టేషన్ వద్ద పర్యాటకులు

సీసీరోడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు

శాలిగౌరారం : మండల పరిధిలోని పెర్కకొండారం గ్రామ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ రూ.10లక్షలు మంజూరు చేసినట్లు గ్రామ సర్పంచ్ మర్రెడి మంజులరంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం సీబీఆర్ నిధుల నుంచి నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మాల్ బస్టాండ్‌లో బస్‌పాస్ మేళా

మాల్ : చింతపల్లి మండల పరిధిలోని మాల్‌బస్టాండ్‌లో వికలాంగులకు నేడు ఉచిత బస్‌పాస్ మేళా నిర్వహించనున్నట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు ఉచిత బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదరం క్యాంప్ సర్టిఫికెట్ జిరాక్స్‌తో పాటు ఆధార్‌కార్డుజిరాక్స్, రెండు పాస్ ఫొటోలతో ఉదయం 9గంటల వరకు రావాలని తెలిపారు.

ఆసరా పెరిగింది.!

- జిల్లాలో 1,39,229 మందికి పింఛన్
- 2017లో కొత్తగా 12,800 మందికి మంజూరు
- నెలకు రూ.14.93 కోట్లు అందిస్తున్న ప్రభుత్వం

సూర్యాపేట, నమస్తే తెలంగాణ :అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందినప్పుడే సమాజంలో అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుతో జిల్లాలో పక్కాగా అమలవుతున్నది. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నిరంతర పర్యవేక్షణలో జిల్లాలో సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. సమైక్య పాలనలో వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు చాలీచాలని పింఛన్ ఇవ్వగా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వికలాంగులకు రూ. 1,500, వితంతువులు, వృద్ధులు, చేనేత కార్మికులకు, కల్లు గీతకార్మికులకు రూ.1,000 చొప్పున అందిస్తున్నారు. ఒంటరి మహిళలకు సైతం ఆసరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో జిల్లాలోని 6,426 మంది ఒంటరి మహిళలను గుర్తించి వారికి రూ.1,000 చొప్పున పంపిణీ చేస్తున్నారు. వీరితోపాటు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సైతం రూ.1,000 చొప్పున ఆసరా పింఛన్ అందిస్తున్నారు. ఇలా జిల్లాలో 1,39,229 మందికి నెలకు రూ.14.93 కోట్ల ఆసరా పెన్షన్ ప్రభుత్వం అందిస్తున్నది. నెలకు రూ.14.93 కోట్ల చొప్పున ఏడాదికి జిల్లాలో సుమారు రూ.150 కోట్ల మేర పింఛన్ల రూపేన ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది.

ఈ ఏడాది 12,800 నూతన పింఛన్లు

నూతన జిల్లాగా ఏర్పడినప్పటికి జిల్లాలో పెన్షన్‌దారుల సంఖ్య 1,29,854 మంది ఉన్నారు. డిసెంబర్-2016 నుంచి డిసెంబర్ -2017 వరకు ఈ సంఖ్య 1,39,229కు చేరింది. గత ఏడాది మొత్తం 12,800 నూతన పెన్షన్‌లను ప్రభుత్వం మంజూరు చేసింది. గత సంవత్సరం ప్రభుత్వం కొత్తగా పెన్షన్ ఇచ్చిన వాటిలో



వృద్ధాప్య పింఛన్లు-2052, వికలాంగులకు- 1059, వితంతువులకు 2843, చేనేత కార్మికులకు 83, గీత కార్మికులకు 337, ఒంటరి మహిళలకు 6426 ఉన్నాయి.

మండలాల వారీగా పింఛన్‌దారుల వివరాలు

సూర్యాపేట జిల్లాలో 23 మండలాలతోపాటు మూడు మున్సిపాలిటీలలో ప్రభుత్వం పింఛన్లు అందిస్తున్నది. వీటిలో మండలాల వారీగా పెన్షన్‌లు తీసుకునే వారి వివరాలు ఇలా ఉన్నాయి. అనంతగిరిలో - 2,852, ఆత్మకూర్(ఎస్)-7,520, చిలుకూరు- 4,825, చింతలపాలెం - 3,846, చివ్వెంల - 5,782, గరిడేపల్లి - 7,926, హుజూర్‌నగర్ రూరల్ - 3,392, హుజూర్‌నగర్ మున్సిపాలిటీ - 3,932, జాజిరెడ్డిగూడెం- 5,281, కోదాడ రూరల్ - 7,341, కోదాడ మున్సిపాలిటీ- 4,935, మద్దిరాల -4,570, మఠంపల్లి- 5,868, మేళ్ల చెర్వు- 4,650, మోతె - 6,986, మునగాల- 5,795, నడిగూడెం-3,683, నాగారం - 3,215, నేరేడుచర్ల- 5,145, నూతనకల్ - 5,215, పాలకీడు- 2,709, పెన్‌పహాడ్ -6,072, సూర్యాపేట రూరల్- 7,087, సూర్యాపేట మున్సిపాలిటీ- 8,397, తిరుమలగిరి -5,048, తుంగతుర్తి - 6,128 మంది పెన్షన్ దారులు ఉన్నారు. వీరితోపాటు జిల్లా వ్యాప్తంగా 1,022 మంది ఆర్ట్ పెన్షన్‌దారులు ఉన్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా 1,39,225 మందికి పెన్షన్ దారులు ఉన్నారు.

అర్హులందరికీ మంజూరు చేస్తున్నాం



జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్లు అందిస్తున్నాం. ఈ 2017లో సుమారు 12,800 మందికి నూతన పింఛన్లు ఇచ్చాం. దరఖాస్తులు అందిన వెంటనే విచారణ చేసి వారిని అర్హుల జాబితాలో చేర్చాం. ప్రభుత్వం అందిస్తున్న ఈ పెన్షన్‌లు ఎంతో ఉపయోగ పడుతున్నాయి. ఆర్థిక సహాయాన్ని వారి అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలిగినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి.

-సుందరి కిరణ్‌కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి, సూర్యాపేట

బంగారు తెలంగాణ దిశగా ప్రభుత్వం ముందుకు..

టీఆర్ఎస్‌లో పలువురి చేరిక సందర్భంగా కాసోజు శంకరమ్మ



కండువా కప్పి టీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కాసోజు శంకరమ్మ

చింతలపాలెం : బంగారు తెలంగాణ సాధించే దిశగా తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగుతున్నదని హుజూర్‌నగర్ నియోజక వర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కాసోజు శంకరమ్మ అన్నారు. చింతలపాలెం అడ్లూరులో టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పింగళి వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన టీఆర్ఎస్ పార్టీ జెండా, దిమ్మెను ఆమె ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలకు చెందిన సుమారు 100 మందిని టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శంకరమ్మ మాట్లాడుతూ దేశ చరిత్రల్లో ఏ పార్టీ చేయని విధంగా టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న కరెంట్ సమస్యను అధిగమించి రాష్ట్ర రైతాంగానికి 24 గంటలు కరెంట్ అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భుక్యా ఝూమా దోశ్యా నాయక్, మాజీ ఎంపీపీ పాలేటి రామారావు, రేబల్లె సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, పప్పుజాను, నియోజక వర్గ నాయకులు సయ్యద్ ఉంగరాల సైదా, రాయల వెంకటేశ్వర్లు, నర్సింహాచారి, ఉపేంద్ర, శ్రీనివాస్, నాగేశ్వరావు, వీరారెడ్డి, శేషిరెడ్డి, రామన్న, గ్రామ పెద్దలు, వార్డ్ మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తెగ తాగేశారు!

- ఒక్క రోజు ఖర్చు రూ.9 కోట్లకుపైనే..
- కిక్కుకు రూ.7.86 కోట్లు, తిండికి రూ.1.5 కోట్లు
- ఏటేటా పెరుగుతున్న వైనం

సూర్యాపేట, నమస్తే తెలంగాణ ప్రతినిధి :

డిసెంబర్ 31 వచ్చిందంటే కోట్లాది రూపాయల మద్యం ఏరులై పారుతుంది. మేకలు, కోళ్ల వేలసంఖ్యలోనే తెగడం..కేకులు, స్వీట్లు, పటాకులు, డీజేసౌండ్లు ఇలాంటి వాటికి పెట్టే ఖర్చు లెక్కేస్తే దిమ్మతిరిగి పోవడం ఖాయం. మామూలుగా వేడుకలైనా, ఇతరత్రా సెలబ్రేషన్లు ఇలా ఏది అయినా మద్యం ప్రియులకు పండుగే. దాని పేరిట మద్యం మత్తులో మునిగి ఆనందిస్తుంటారు. కాగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాలు, మతాల వారు కలిసి జరుపుకునే ఏకైక ఉత్సవం నూతన సంవత్సర వేడుకలు. పాత ఏడాది చివరి రోజైన డిసెంబర్ 31 నాడు మందుబాబులకు అవధులు ఉండవు. గత ఏడాదికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పేరిట జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున మందు దావత్‌లు చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు కోట్లాది రూపాయల మద్యం విక్రయాలు జరిగాయి. వీరి సరదాను తీర్చేందుకు ప్రభుత్వాలు కూడా ఆ ఒక్కరోజు వరకు వెసులుబాటును కల్పిస్తూ రాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలను తెరిచి ఉంచేలా ఆదేశాలు జారీ చేయడం ఏళ్లతరబడి రివాజుగా వస్తుంది. ఈ ఏడాది కూడా అలాగే తెరిచి ఉంచారు.

ఏటేటా పెరుగుతున్న కిక్కు : డిసెంబర్ 31న జరిగే దావత్‌ల ఖర్చు ఏటేటా పెరుగుతూ వస్తోంది. మామూలుగా గతంలో అయితే ఏడాది కేడాది 5 నుంచి 10 లక్షల వరకు పెరుగుతుండగా ఈ సారి నూతన సంవత్సరం మొదటి రోజు సెలవు రావడంతో మద్యం ప్రియులకు అవధులు లేకుండా పోయింది. దీంతో గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం పెరుగుదల కనీవినీ ఎరుగని రీతిలో ఉంది. 2015 డిసెంబర్ 31న జిల్లాలోని 65 వైన్స్‌లు, 12బార్‌షాపుల ద్వారా రూ.3.35కోట్ల మద్యం విక్రయించగా 2016 డిసెంబర్ 31న అదనంగా రూ.10లక్షలు పెరిగి 3.45 కోట్లకు చేరింది. 2017లో కొత్తగా ఆరు షాపులతో 71 వైన్ షాపులు, 12 బార్‌లు ఉన్నాయి. ఈ సారి ఏకంగా రూ.4.61కోట్లు పెరిగి 7.85 కోట్లకు చేరినట్లు అధికారుల ద్వారా తెలిసింది. ఇంతటి పెరుగుదలకు కారణం మద్యం ధరలు పెరగడం ఒక కారణం కాగా దుకాణాల్లో కొంతమేర మద్యం ఉండి ఉంటుందని, అలాగే మరుసటి రోజు సెలవు రావడం కూడా ఓ కారణమని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రాలతోపాటు అన్ని మండల కేంద్రాలు, గరిడేపల్లి, మునగాల, తిరుమలగిరి లాంటి చిన్న పట్టణాల్లో ఉన్న బార్, వైన్ షాపుల్లో డిసెంబర్ 31న కిటకిటలాడాయి.

ఈసారి అమ్మకాలు పెరిగాయి



గతేడాదితో పోల్చితే ఈ ఏడాది డిసెంబర్ 31న జిల్లాలో మద్యం అమ్మకాలు పెరిగాయి. గతేడాది ఒక్కరోజులో రూ.3.55కోట్ల మద్యం సేల్ కాగా ఈ ఏడాది దాదాపు 4.61 కోట్లు పెరిగి సుమారు 7.85కోట్లకు చేరుకుంది. దీనికి కారణం ధరలు పెరగడంతోపాటు జిల్లాలోని లిక్కర్ దుకాణాల్లో స్టాక్ ఉండి ఉంటుంది.

-శ్రీనివాసరావు(సూపరింటెండెంట్, ఎక్సైజ్)

జిల్లాలో మద్యం విక్రయాలు నియోజకవర్గాల వారీగా ..

	లిక్కర్(బాక్స్)	విక్రయాలు (రూ)	బీర్లు(బాక్స్)	విక్రయాలు(రూ.)
సూర్యాపేట	1455	1,74,60,000	4530	59,78 000
తుంగతుర్తి	1192	1,43,04,000	2035	26,86 000
కోదాడ	1515	1,81,80,000	2023	26,70,000
హుజూర్‌నగర్	1247	1,49,64,000	1781	23,51,000
మొత్తం	5409	6,49,08,000	10,369	1,36,85,000

సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

ఎస్పీ ప్రకాష్‌జాదవ్.. ఈ వారం గ్రీవెన్స్‌డేకు ఐదు ఫిర్యాదులు



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ ప్రకాష్‌జాదవ్

కుడకుడరోడ్డు : సమాజంలో ప్రతి ఒక్కరూ తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప గొడవలకు పాల్పడవద్దని ఎస్పీ ప్రకాష్‌జాదవ్ అన్నారు. సోమవారం పోలీసు గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన పలువురి నుంచి ఫిర్యాదులు స్వీకరించి మాట్లాడారు. వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలు కొనుగోలు, అమ్మకాల విషయంలో చట్టపరంగా వ్యవహరించాలని, వాటికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు పరిశీలించుకోవాలని, బ్రోకర్లను నమ్మి మోస పోవద్దని తెలిపారు. ఈవారం గ్రీవెన్స్‌డేకు ఐదు ఫిర్యాదులు అందాయని, వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించామని చెప్పారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సన్మానం



ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను సన్మానిస్తున్న ఎస్పీ ప్రకాష్‌జాదవ్

కుడకుడరోడ్డు : జిల్లా పోలీస్‌శాఖలో పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన సూర్యాపేట ట్రాఫిక్ ఎస్.ఐ ప్రభాకర్, మోతె ఎస్ఐ గపూర్, తిరుమలగిరి పీఎస్ ఏఎస్ఐ జిలానీలను ఎస్పీ ప్రకాష్‌జాదవ్ సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఇన్ని రోజులుగా పోలీసు సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వారికి అందాల్సిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ షేక్ ఇస్మాయిల్, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, రమణారెడ్డి, రాఘవరావు, శ్రీనివాసరావు, రాంచందర్‌గౌడ్, అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారధి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ -నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI టివోళి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50				GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్
మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వ్యవసాయానికి నిరంతర వెలుగులు

- 24 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్
- సీఎం కేసీఆర్ ఆలోచన, దూరదృష్టి ఫలితమే నిరంతర విద్యుత్
- సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి



కోమటికుంటలో 24 గంటల విద్యుత్‌ను ప్రారంభిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



కృష్ణసముద్రం గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

చివ్వెంల : దేశ చరిత్రలో మొదటి సారిగా.. అందరూ అసాధ్యమన్న దానిని సుసాధ్యం చేసి రైతులకు ఉచిత 24 గంటల విద్యుత్‌ను అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వాలకే దక్కుతుందని విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం కుడకుడ ఆవాసం కోమటికుంటలో ఆదివారం అర్ధరాత్రి వ్యవసాయ బోరు మోటారు ఆన్ చేసి వ్యవసాయానికి ఉచిత 24గంటల విద్యుత్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే గృహ వినియోగానికి, పారిశ్రమలకు, వ్యాపార అవసరానికి 24గంటల విద్యుత్‌ను అందించి, సంవత్సరం తిరుగక ముందే రైతాంగానికి 9గంటల విద్యుత్‌ను అందించామన్నారు. మూడేళ్ల కాలంలో 24లక్షలకు పైగా వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న మొట్ట మొదటి రాష్ట్రంగా భారత దేశంలో తెలంగాణ రికార్డు నెలకొల్పిందన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచన దూరదృష్టి ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ ఫలితమే ఇంతటి గొప్ప విజయానికి నాంది అన్నారు. ఇందుకు కిందిస్థాయి లైన్‌మన్ నుంచి సీఎండీ వరకు కృషి చేశారన్నారు. విద్యుత్ లేని ఆ రోజుల్లో ఆటోమెటిక్ స్టాటర్లు వినియోగించుకోవడం అలవాటైందని, వాటినే కొనసాగిస్తే భూగర్భజలాలు అయిపోయి రైతాంగం ఇబ్బందులు పడే అవకావం ఉందన్నారు. భూగర్భజలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందుకే అటోమేటిక్ స్టాటర్లు తొలగించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశించిన పద్దతుల్లో బంగారు పంటలు పండించి తెలంగాణ రైతు దేశానికి ఆదర్శం కావాలన్నారు. అనంతరం కుడకుడలో సమీకృత బాలుర విద్యార్థి వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, షెడ్యూల్డ్ కులాల జిల్లా అధికారి కె.దయానందరాణి, ఆర్డీఓ ఎస్.మోహన్‌రావు, నాయకులు రౌతు నర్సింహారావు, ఎస్‌కె.బాష, గొడ్డేటి సైదులు, ఎంపీటీసీ నాగరాజు, పగిళ్ల శంకర్, ఉట్కూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దశల వారీగా డబుల్ బెడ్రూం ఇండ్లు

ఆత్మకూర్.ఎస్ : పేదలకు దశలవారీగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేదే ప్రభుత్వ లక్షమని విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ ఆవాస ప్రాంతమైన కృష్ణసముద్రంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వాలు ఇండ్లు ఇస్తామని చెప్పడంతో నిరుపేదలు తమకున్న గుడిసెలను తీసేసి, అప్పులు చేసి, బంగారం అమ్మి బునాదులు నిర్మించుకుంటే వారికి ఇండ్లు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇబ్బందులు కలుగవద్దని డబుల్ బెడ్రూంలు నిర్మించి ఇస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కృష్ణ సముద్రం ప్రజలతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్ మంత్రి జగదీష్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, మార్కెట్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, సర్పంచ్ బెల్లం కొండ మంగమ్మ, ఎంపీటీసీ మేరెడ్డి అనసూర్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ కాకి కృపాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కంచర్ల వెంకటరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, కోడి రవి, మల్లయ్య, పురుషోత్తం, సత్యనారాయణ, శ్రీను, లింగ, హేమ్లా తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టుకు పోటెత్తిన భక్తులు

నార్కట్‌పల్లి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు కిక్కిరిసాయి. తెల్లవారు జాము నుంచే ఆలయానికి భక్తుల తాకిడి ప్రారంభమైంది. జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోనేటిలో స్నానమాచరించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి దంపతులు, సర్పంచులు మల్గ రమణ బాలకృష్ణ, పుల్లెంల అచ్చాలు గౌడ్ దంపతులు దేవాలయ నూతన పాలకవర్గ సభ్యులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జి ఈఓ సైకం అంజనా రెడ్డి, సూపరిండెంట్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మౌలిక వసతులను కల్పించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మేకల వెంకట్ రెడ్డి, కొల్లోజు శ్రీనివాసులు, గడ్డం పశుపతి, గౌలీకర్ శ్రీను, నాంపల్లి శ్రీను, నల్ల వెంకన్న, రాధారపు విజయలక్ష్మి, ఎ మోహన్ రెడ్డి, బాలెం భిక్షం, మర్రి నర్సింహ, గాదె లతీఫ్, రేగట్టె నర్సింహారెడ్డి, యామ దయాకర్, కనుకు సహాని, దేవాలయ సిబ్బంది వల్లూరి శంకర్, సూరకంటి ఇంద్రసేనారెడ్డి, ఎరిగల శ్రీనివాస్ రెడ్డి, కట్టా రాజయ్య, దేవర లచ్చయ్య, చిక్కుళ్ళ వెంకటయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





చెర్వుగట్టు ఆలయంలో దైవదర్శనం కోసం క్యూలైన్లో భక్తుల రద్దీ



ఎమ్మెల్యేకు కిశోర్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

ఎమ్మెల్యేకు కిశోర్‌కు టీఆర్‌ఎస్ నాయకుల శుభాకాంక్షలు

నూతనకల్ : నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను నల్లగొండలోని ఆయన నివాసంలో టీఆర్‌ఎస్ మండల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కందాల దామోదర్‌రెడ్డి, ఎల్మినేటి కృష్ణప్రశాంత్, చూడి లింగారెడ్డి, అచ్చిరెడ్డి ఉన్నారు.

రోడ్ల విస్తరణతో నాగారానికి మహర్దశ

- ఎన్నో ఏళ్లుగా అవస్థలు పడ్డ ప్రజలు
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల వాసులు



నాగారం గ్రామం

నాగారం : రోడ్ల విస్తరణతో నాగారం మండల కేంద్రానికి మహర్దశ రానుంది. మండల కేంద్రం గుండా వెళ్లే సూర్యాపేట - జనగాం 365 జాతీయ రహదారిని రెండు లైన్ల నుంచి దాదాపు రూ.730కోట్లతో మూడు లైన్ల రోడ్‌గా విస్తరిస్తున్నారు. దీనికి తోడుగా నాగారం - తుంగతుర్తి రహదారి సింగిల్ రోడ్ నుంచి దాదాపు రూ.23కోట్లతో డబుల్‌రోడ్‌గా మారుస్తున్నారు. దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే కల్వర్టులు పూర్తి అయ్యి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి రోడ్డు వెడల్పు పనులు వేగంగా చేస్తున్నారు. దీంతో ఈ రెండు రహదారులు పూర్తి అయితే నాగారం మండలానికి రవాణా వ్యవస్థ పెరిగి అభివృద్ధి చెందనుంది. సూర్యాపేట - జనగాం జాతీయ రహదారి పనులు సూర్యాపేట నుంచి మొదలు పెట్టి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పెద్ద పెద్ద వృక్షాలను తొలగించి రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగిస్తున్నారు.



శరవేగంగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు(ఫైల్)

గతంలో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తం

గత పాలకుల పుణ్యామని నియోజకవర్గంలో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఏర్పడింది. మరీ ముఖ్యంగా నాగారం - తుంగతుర్తి రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు అర చేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణించేవారు. నూతన రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ రహదారుల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టి రహదారులను మంజూరు చేయించి విస్తరణ పనులు మొదలు పెట్టడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయంగా ఉండేది



గతంలో నాగారం - తుంగతుర్తి రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయంగా ఉండేది. రోడ్డు విస్తరణ చేస్తుండడంతో ప్రయాణం సాఫీగా సాగుతుంది. రోడ్డు వెడల్పుకు కృషి చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు.

– గడ్డం ఉప్పలయ్య, నాగారంబంగ్లా

మండల అభివృద్ధి చెందుతున్నది



రోడ్డు విస్తరణ చేయడంతో రవాణా మెరుగుపడి మండల అభివృద్ధి చెందుతున్నది. దీనికి సహకరించిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారు.

– పానుగంటి నర్సింహారెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల కో-ఆర్డినేటర్, ఫణిగిరి

'పశువులకు గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు వేయించాలి'

అర్వపల్లి : రైతులు తప్పనిసరిగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని వీఎల్‌ఓ మహేందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ప్రస్తుతం గాలికుంటు వ్యాధి సోకుతున్నట్లు తెలిపారు. దీంతో పశువులు అనారోగ్యం బారినపడి మేత మేయవని తెలిపారు. పశువులకు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని అన్నారు. రైతులు ఈ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో 480 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఓఎస్ శ్రీనివాస్, రైతులు లొడంగి భిక్షం, బొల్లం వెంకన్న, కంపసాటి లింగయ్య, మహంకాళి, వీరమల్లు, జానిమియా, భాషామియా, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

24గంటల విద్యుత్ అందించడం హర్షణీయం

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : టీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించటం హర్షణీయమని రైతు సమన్వయ కమిటీ మండల కో కన్వీనర్ మూల అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విడిపోతే విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంటుందని సమైక్యవాదులు చేసిన కుట్రలను సీఎం కేసీఆర్ 3 సంవత్సరాల్లోనే పటాపంచలు చేసి రైతులకు నూతన సంవత్సర కానుకగా నిరంతర విద్యుత్ అందించటం చారిత్రాత్మకమని అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. గత ప్రభుత్వాలు 65 సంవత్సరాల్లో పరిష్కరించలేని విద్యుత్ సమస్యను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం ఏర్పాటు జరిగిన మూడు సంవత్సరాల్లో పరిష్కరించిందన్నారు. రైతులు స్వచ్ఛందంగా ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించుకొని విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రవీందర్ రెడ్డి, భిక్షం, యాదగిరి పాల్గొన్నారు.

నాగారంలో..

నాగారం : రైతులు 24గంటల ఉచిత విద్యుత్ అందజేయడం హర్షణీయమని రైతు సమన్వయ కమిటీ మండల కో-ఆర్డినేటర్ పానుగంటి నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందుకు కృషి చేసిన సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని అంబయ్య, కల్లెట్ల పల్లి ఉప్పలయ్య, శేఖర్‌రెడ్డి, పాదిల రమేష్, కేశాని అంజయ్య, రామ్మూర్తి, బాలమల్లు పాల్గొన్నారు.

సింగారెడ్డిపాలెం చర్చి అభివృద్ధికి ఆర్థికసాయం

పెన్‌పహాడ్ : మండలంలోని సింగారెడ్డిపాలెంలో రహదారి పక్కనే ఉన్న డబ్ల్యూఎంఈ సియోను చర్చి అభివృద్ధికి సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి ఆర్థికసాయం అందించారు. స్థానిక ఎంపీటీసీ తూముల సురేష్‌రావు రూ.30వేలు, సర్పంచ్ నాగరాజు రూ.10వేలు చర్చికి విరాళం అందించగా పాస్టర్ జాన్‌మార్క్ పేద మహిళలకు 150చీరెలు పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌బోస్, ఏలియా, మొండి కత్తి లింగయ్య, సైదులు, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ- ఒకరిపై ఒకరు ఫిర్యాదులు

మద్దిరాల : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో అల్లర్లు జరిగాయి. గ్రామస్తులు అల్లర్లను చెదరగొట్టే క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, టీఆర్‌ఎస్ కార్యకర్తల ఇండ్లలోకి వెళ్లి మద్యం సీసాలు పగులగొట్టి కనపడిన వస్తువులను ధ్వంసం చేశారు. ఆదివారం రాత్రి నుంచి గుమ్మడవెల్లి గ్రామంలో పోలీసులు గస్తీ కాచి గ్రామాన్ని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం ఉదయం కాంగ్రెస్, టీఆర్‌ఎస్ ఇరు వర్గాల వారు ఒకరిపై ఒకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. ఇరువురి వివరాలను పరిశీలించి కేసులు నమోదు చేస్తామని ఏఎస్ఐ యాదగిరి తెలిపారు.

అంబరాన్నంటిన 'నూతన' సంబురాలు

• ముగ్గులు వేసి స్వాగతం పలికిన మహిళలు

బొడ్రాయిబజార్ : పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ నూతన సంవత్సరానికి ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతూ వేడుకలను అంబరాన్నంటేలా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలో చిన్నా పెద్ద తేడా లేకుండా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. అర్ధరాత్రి 12గంటల తరువాత ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుతూ పటాకులు పేల్చారు. యువకులు, మహిళలు కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచుతూ, యువకులు బైకులపై తిరుగతూ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ తమ ఇండ్ల ముందు అందంగా ముగ్గులు వేసి రంగులను అలంకరించారు. నూతన సంవత్సరం సందర్భంగా పలు దేవాలయాలు భక్తులతో తెల్లవారుజాము నుంచే పొటెత్తాయి. పట్టణంలోని వెంకటేశ్వర, సంతోషి మాత, రామలింగేశ్వర, ఉమామహేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి. సోమవారం నూతన సంవత్సరం రోజు శివుడికి ప్రీతికరం కావడంతో శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని స్వామివారికి పాలాభిషేకాలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని సెంటినరీ బాప్టిస్టు చర్చి, మన్నాచర్చి, నిర్మలమాత చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఆయా వార్డుల్లోని ప్రధాన కూడళ్లలో యువకులు భారీ ఎత్తున డ్యాన్స్‌లు చేస్తూ కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సూర్యాపేటరూరల్ : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రజలు, యువకులు, నాయకులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుంటు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నాగిరెడ్డి ఆధ్వర్యంలో జనగాం క్రాస్‌రోడ్డులో పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నాగయ్యగౌడ్, నవీన్‌గౌడ్, జనార్దన్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



బొడ్రాయిబజార్ : రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నూతన లక్ష్యంతో ముందుకు సాగాలి : ప్రకాష్

చివ్వెంల : కొత్త సంవత్సరంలో నూతన లక్ష్యంతో ముందుకు సాగాలని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి ప్రకాష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి ఆవాసం ఖాసీంపేటలోని బేతస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లా ఫాస్టర్స్ సంస్థ అధ్యక్షుడు రెవరెండ్ దుర్గం ప్రభాకర్ నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. అనంతరం కేక్‌కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గండూరి కృపాకర్, మైనార్టీ కో-అప్షన్ సభ్యురాలు పెద్దపంగు స్వరూపారాణి, దుర్గయ్య, సైదులు, శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, పూర్ణ శశికాంత్, మోజేష్, ఏసురత్నం, బాలాజీనాయక్, డేవిడ్, రూబెన్, నాగునాయక్, శ్యాంసన్ పాల్గొన్నారు.

ఉండ్రుగొండలో ప్రత్యేక పూజలు

మండల పరిధిలోని వల్లభాపురం ఆవాసం ఉండ్రుగొండ గిరిదుర్గంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం క్షత ఘటాభిషేకం సందర్భంగా 108 కళాశాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. నూతన సంవత్సరం కావడంతో జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి చైర్మన్ కృష్ణకుమార్, కృష్ణమోహన్, గోపాల కిషన్‌రావు, శ్రీరాములు, వెంకటాచారి, వెంకన్న పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనదారులు వాహనాలకు పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యాదగిరి, కుశలయ్య, డైరెక్టర్లు నారాయణ, అశోక్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పూలమ్మ, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : శుభాకాంక్షలు తెలుపుకుంటున్న నాయకులు



ఆత్మకూర్.ఎస్ : పూజలు చేస్తున్న భక్తులు



చివ్వెంల : ఉండ్రుగొండలో పూజలు చేస్తున్న అర్చకులు



బొడ్రాయిబజార్ : పూజలు చేస్తున్న మహిళలు



చివ్వెంల : ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులు



బొడ్రాయిబజార్ : ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు

ఉద్యోగోన్నతితో బాధ్యతలు పెంపు

• ఎస్పీ ప్రకాష్‌జాదవ్



ఉద్యోగులను అభినందిస్తున్న ఎస్పీ ప్రకాష్‌జాదవ్

కుడకుడరోడ్డు : ఉద్యోగోన్నతి పెరగడంతోపాటు బాధ్యతలు పెరుగుతాయని అందుకు అనుగుణంగా నిస్వార్థ సేవలు అందించాలని ఎస్పీ ప్రకాష్‌జాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన వారిని సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించి ఆయన మాట్లాడారు. సమాజంలో సహోద్యోగులతోపాటు ప్రజల పట్ల బాధ్యతగా, పారదర్శకంగా పని చేస్తూ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలన్నారు. పదోన్నతి పొందిన హనుమాన్, ముత్తయ్య, బాల్‌సింగ్, మల్సూర్, నర్సింహారావు, వెంకటేశ్వర్లును అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్పీ షేక్‌ఇస్మాయిల్, డీఎస్పీలు నాగేశ్వర్‌రావు, రమణారెడ్డి, ఎస్‌బీసీఐ రాఘవరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, రాంచందర్‌గౌడ్, అమర్‌సింగ్ పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్లతో మానసిక ప్రశాంతత

• మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్

సూర్యాపేటటౌన్ : పొద్దంతా పనులు చేసుకొని మానసికంగా శారీరకంగా అలసటకు లోనైన వారికి ఎగ్జిబిషన్లు మానసిక ప్రశాంతతను ఇస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్ అన్నారు. ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయం వద్ద నూతనంగా ఏర్పడిన భారత్ ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి ఆమె మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా చూసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రకాష్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ లవకుశ, కౌన్సిలర్లు పోలెబోయిన రాధిక, విజయ్ కుమార్, నాయకులు యాదగిరి, ఫక్రుద్దీన్, నాగరాజు, మేనేజర్ సురేష్, ప్రొప్రైటర్ ఎస్.కె.రెహమత్, వెంకన్న పాల్గొన్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాలల వ్యవహకర్తల సమ్మేళనం



మాట్లాడుతున్న ట్రస్మా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్ : రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో నేడు సూర్యాపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల వ్యవహకర్తలందరితో పట్టణంలోని జీవీవీ గార్డెన్స్‌లో సాయంత్రం 4గంటలకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పులుసు వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శి మారం లింగారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల వ్యవహర్తలంతా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కోటిరెడ్డి, నాగయ్య, రమేష్, హనుమంతరావు, ప్రకాష్‌రెడ్డి, కృష్ణ, నరేష్, శ్రీనివాస్‌నాయుడు, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవినీతి అధికారిని పట్టుకోవడంలో పోలీస్ శాఖ భేష్ : సంకినేని



టేబుల్ క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న బీజేపీ నాయకుడు వెంకటేశ్వర్‌రావు

భానుపురి : అవినీతి అధికారి అశోక్‌రావును పట్టుకోవడంలో పోలీస్ శాఖ భేష్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సంకినేని వెంకశ్వర్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో సంకినేని తన నివాసంలో పార్టీ కార్యకర్తల సమక్షంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. రాజకీయాలకు తావు లేకుండా అవినీతి అధికారి అశోక్‌రావును పట్టుకోవడం పోలీస్ శాఖ నిజాయితీకి నిదర్శనమన్నారు. ఇలాంటి అవినీతి జలగలను పట్టుకుంటే ప్రజలకు పోలీసులపై సదాభిప్రాయం ఏర్పడి అలాంటి వారి గురించి సమాచారం అందించే వారు రహస్యంగా తయారవుతారని అన్నారు. కనీస ఆధారాలు దొరికినా పోలీస్ శాఖ ఇదే ఒరవడి సాగిస్తే జిల్లాలో లంచగొండి అధికారులు తగ్గిపోతారని, వ్యవస్థ మారి పోతుందని అన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సంకినేని వరుణ్‌రావు, భిక్షం, అబీద్, యాదగిరి, రాము, వీరేంద్ర, సలేంద్రచారి, శ్రీను, కిరణ్, శివప్రసాద్, రాము, సంపత్‌నాయుడు పాల్గొన్నారు.

అవయవదానం మహాదానం : రామయ్య

భానుపురి : అవయవదానం మహాదానమని స్పందనా సేవా సంస్థ అధ్యక్షులు వనమా వెంకట రామయ్య, ఆ సంస్థ క్రియాశీలక సభ్యుడు గుండా వెంకటప్పయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో కస్తూరి బజార్‌లో నివాసం ఉంటున్న పొదిల రాములమ్మ గుండా వెంకటప్పయ్యకు అవయవదాన అంగీకార పత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నేడు అనేక మంది వివిధ దవాఖానాల్లో నేత్రాల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవయవదానంపై ఆసక్తి ఉన్న వారు ఈ నెంబర్ 9440735447కు సంప్రదించాలని కోరారు.

కృష్ణకుమార్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గవర్నర్ నరసింహన్



క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న గవర్నర్ నరసింహన్

భానుపురి : గిన్నిస్ రికార్డు హోల్డర్ పెండెం కృష్ణకుమార్ క్యాలెండర్‌ను రాష్ట్ర గవర్నర్ నరసింహన్ సోమవారం రాజ్‌భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెండెం కృష్ణకుమార్ మాట్లాడుతూ తన సేవా కార్యక్రమాలను, తనలోని విభిన్న పాత్రల్లో అభినయాన్ని చూపిన చిత్రాలను చూసి గవర్నర్ అభినందించినట్లు తెలిపారు. దాదాపు 4సార్లు తాను గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సూర్యాపేటలోని తన శ్రేయోభిలాషులు కృష్ణకుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

మధుసూదన్‌రావుకు మంత్రి జగదీష్‌రెడ్డి పరామర్శ


మధుసూదన్‌రావును పరామర్శిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

కుడకుడరోడ్డు : ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణ ప్రముఖుడు, భాషా పండితుడు కొల్లు మధుసూదన్‌రావును రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి జగదీష్‌రెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, సుబ్బారావు, ఆనంద్, శ్రీనివాస్, భిక్షారెడ్డి, సత్యనారాయణ, కౌన్సిలర్ మహేశ్వరి, దశరథ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకు 24గంటల విద్యుత్‌పై హర్షం

ఆత్మకూర్.ఎస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేసినందుకు టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ కాకి కృపాకర్‌రెడ్డి, మండలంలోని రైతులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రప్రథమంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, రాంరెడ్డి, రవి, సత్తిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణ, బొబ్బర్‌రెడ్డి, రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి, లాలు, పురుషోత్తం పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌పట్ల మంత్రి జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు

బొడ్రాయిబజార్ : నూతన సంవత్సర కానుకగా రైతులకు 24గంటల ఉచిత కరెంట్ అందజేయడంపై సీఎం కేసీఆర్, రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్, అధ్యక్షుడు కేవీ జాన్సన్, పి.కరంట్‌రావు, కమలాకర్, చుక్క గిరి, అబ్బాస్, మారం శ్రీనివాస్, తోట శ్రీనివాస్, బీవీ చారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిర నాటి నుంచి సీఎం కేసీఆర్, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, టీఎస్ ఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, టీఎస్ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు విద్యుత్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజలకు, రైతులకు 24గంటల కరెంట్ ఇవ్వడం హర్షణీయమన్నారు. లక్షలాది కిలోమీటర్ల లైన్లు, ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లు, 132కేవీ, 222కేవీ, 33/11కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టి కొత్త జనరేషన్ స్టేషన్లు భూపాలపల్లి 600ఎంవీ ప్రాజెక్టు, కెటీపీఎస్ 5స్టేజీ 2వేల మెగావాట్ల విద్యుత్‌ను అధనంగా రూపొందించుకొని రైతులకు 24గంటల విద్యుత్ అందించడంలో విద్యుత్ ఉద్యోగులు కీలక బాధ్యతలు వహించారన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ కిట్స్ బహూకరణ


విద్యార్థులకు డ్రాయింగ్ కిట్లు బహూకరిస్తున్న దేవిదత్తు

బొడ్రాయిబజార్ : చిత్రలేఖనంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రముఖ వ్యాపారవేత్త, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు బ్రాహ్మాండ్లపల్లి దేవిదత్తు 35మంది విద్యార్థులకు డ్రాయింగ్ కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాయింగ్ నేర్చుకుంటున్న పేద విద్యార్థులకు కిట్స్ ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. చిత్రలేఖన శిక్షణ కేంద్రం నిర్వాహకులు అన్నెపర్తి సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తమ శిక్షణ కేంద్రంలో పేద విద్యార్థులకు ఉచితంగా చిత్రలేఖనం నేర్పుతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కేంద్రాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ ఏ.నర్సింహాచారి, పద్మ, ఏ.శ్రీనివాసచారి, శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు ధ్యానమే ప్రధాన మార్గం

- కోపాన్ని దూరం చేస్తూ ప్రేమను పంచాలి
- అరవిందమాత ధ్యాన మందిరంలో మంత్రి జగదీష్‌రెడ్డి

కుడకుడరోడ్డు : మానవ మనుగడలో నిత్యం ఎన్నో సమస్యలు, ఒత్తిళ్లకు లోనై ఎంతోమంది చిన్న విషయాలకే కోపోద్రిక్తులై వివాదాలకు దారి తీస్తున్న సంఘటనలు సమాజంలో ఎన్నో చూస్తుంటామని, ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత మెరుగుపడాలంటే అందుకు ధ్యానమే ప్రధాన మార్గమని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల శ్రీఅరవింద మాతా ధ్యాన కేంద్రంలో ప్రతి ఏడాది ప్రారంభం రోజున జరిగే వేడుకలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రత్యేక వేడుకలకు ఆయన హాజరై శ్రీ అరవిందమాత చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అన్ని రంగాల వారితో కలిసి ఒక నిమిషం పాటు ధ్యానం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎక్కడైతే ప్రశాంత వాతావరణం నెలకొంటుందో ఆ ప్రాంతమంతా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ధ్యాన కేంద్రం నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీ అరవింద కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు వెదిరె రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, డాక్టర్ కరుణాకరరెడ్డి, జనార్దన్, ఉప్పల ఆనంద్, కొల్లు మధుసూదన్‌రావు, కట్కూరి గన్నారెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, గండూరి ప్రకాష్, మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వర్‌రావు, వేదాసు వెంకయ్య, దోసపాటి గోపాల్, పటేల్ రమేష్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజా, యానాల యాదగిరరెడ్డి, తండు శ్రీను, కోటేశ్వరితోపాటు ఎస్పీ ప్రకాష్‌జాదవ్, ఏఎస్పీ షేక్ ఇస్మాయిల్, డీఎస్పీ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.


అరవింద మాత చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి


సుధాబ్యాంక్ వసుధ యాప్‌ను ప్రారంభ అనంతరం మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి, పక్కన మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రవళిక, మీలా సత్యనారాయణ

బ్యాంక్‌లు ఖాతాదారుల విశ్వసనీయతను కాపాడుకోవాలి

భానుపురి : బ్యాంక్‌లు ఖాతాదారుల విశ్వసనీయతను కాపాడుకోవాలని విద్యుత్, ఎస్సీకులాల అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సుధా కో అపరేటీవ్ బ్యాంక్ నూతనంగా ప్రారంభించిన వసుధ పథకం యాప్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. అనతి కాలంలోని 6 నూతన బ్రాంచ్‌లను ప్రారంభించి సుధా బ్యాంక్ ఖాతాదారుల విశ్వనీయతను కాపాడుకుందని అన్నారు. సుధా బ్యాంక్ హామీ లేని వారికి కూడా వారి పొదుపు ఖాతా ఆధారంగా లోన్లు ఇవ్వనుండడం హర్షణీయమని అన్నారు. అరచేతిలోని ఫోన్ ద్వారా అన్ని ఎకౌంట్స్‌ను ఆపరేట్ చేసే సదుపాయాలు నేటి టెక్నాలజీ సొంతం చేసుకుందని అన్నారు. వినియోగదారులు యాప్‌ల విశ్వసనీయతను నిర్ధారించుకున్నాకే యాప్‌లను వాడాలని సూచించారు. సుధా బ్యాంక్ క్యాలెండర్‌ను, అదే విధంగా ఈ నెల 6,7,8 తేదీల్లో జరగనున్న త్యాగరాజు మహోత్సవాల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం సుధా బ్యాంక్ మేనిజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ వసుధ యాప్, పథకం, దాని నెట్‌వర్క్ గురించి వినియోగదారులకు వివరించారు. సుధా బ్యాంక్ చైర్మన్ మీలా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రవళికాప్రకాష్, జిల్లా సహకారశాఖ అధికారి ఎస్.వీ ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి గన్నారెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బడుగుల లింగయ్యయాదవ్, టీడీపీ నాయకులు పెద్దిరెడ్డి గణేష్, సుధా బ్యాంక్ పాలకవర్గ సభ్యులు అశోక్, రాధాకృష్ణ, మహాదేవ్, శంకర్‌లాల్, కౌన్సిలర్ పావని కృపాకర్, ఇతర బ్యాంక్ సిబ్బంది, పురప్రముఖులు, వినియోగదారులు పాల్గొన్నారు.

పలు సంఘాల డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించిన మంత్రి


జీ షాపింగ్‌మాల్ డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి


పీఆర్‌టీయూ టీఎస్ డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

కుడకుడరోడ్డు : నూతన సంవత్సర ప్రారంభ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో పీఆర్‌టీయూ టీఎస్, టీపీటీఎఫ్, టీయూటీఎఫ్ సంఘాలతోపాటు పబ్లిక్‌క్లబ్, జీషాపింగ్‌మాల్ వారు రూపొందించుకున్న డైరీలు, క్యాలెండర్లను ఆయా సంఘాలతో కలిసి వేర్వేరుగా జిల్లా కేంద్రంలో రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి జగదీష్‌రెడ్డి సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ రాష్ట్ర సహధ్యక్షుడు దామెర శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ పర్వతాలు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కస్తూరి కిషన్‌ప్రసాద్, ఉట్కూరి జానకిరాములు, గన్న శ్రీనివాస్, సిహెచ్.వెంకన్న, నోముల వెంకన్న, డి.జవహర్, పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు రాంబాబు, తంగెళ్ల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు భాస్కర్‌రెడ్డి, చెరుకు శ్రీను, కృపాకర్‌రెడ్డి, రామలింగారెడ్డి, వీరారెడ్డి, కోటయ్య, పిండి మధు, మహేష్, దయాకర్, జగన్, గండూరి పావని, గండూరి కృపాకర్ పాల్గొన్నారు.

నూతన సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్


చైర్‌పర్సన్ ప్రవళికకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ అధికారులు

సూర్యాపేట అర్బన్ : నూతన సంవత్సరం సందర్భంగా పట్టణ ప్రజలు సంతోషంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం 2018 నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా తమ నివాసంలో చైర్‌పర్సన్‌కు మున్సిపల్ అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఈ ఏడాది ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవ చేసేందుకు నూతన ఉత్సాహంతో మున్సిపల్ అధికారులు, సిబ్బందిని కలుపుకొని అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఆమెను కలిసిన వారిలో మున్సిపల్ కమిషనర్ ఎన్.శంకర్, కౌన్సిలర్ పావని, ఈఈ జీకేడీ ప్రసాదరావు, మేనేజర్ రాంచందర్ రావు, డీఈ వెంకటేశ్వర్‌రావు, ఆర్వో విజయేందర్‌రెడ్డి, టీపీఓ వసుంధర, టీపీఎస్ ప్రభాకర్, ప్రసాద్ ఉన్నారు.

బీజేపీ మైనార్టీ డివిజన్ కన్వీనర్‌గా చాంద్‌పాష


చాంద్‌పాష

చివ్వెంల : బీజేపీ మైనార్టీ మోర్చా సూర్యాపేట అసెంబ్లీ కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన ఎస్కే చాంద్‌పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చాంద్‌పాషా తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో చాంద్‌పాషా మాట్లాడుతూ ఆ సంఘం జిల్లా సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, రామగిరి నగేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం ఎంపీపీ సతీష్‌కుమార్ నల్లగొండలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సతీష్‌కుమార్‌కు స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్ రెడ్డి, నరోత్తంరెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తిరుమలగిరి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇండ్ల ముందు అందంగా ముగ్గులు వేసి 2018 సంవత్సరానికి స్వాగతం పలికారు.



తిరుమలగిరి : సన్మానం అనంతరం ఎంపీపీ సతీష్‌కు మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే కిశోర్



నూతనకల్ : కేక్ కట్ చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

నాగారంలో..

నాగారం : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరిగాయి. సందర్భంగా యువత అర్ధరాత్రి నుంచి కేరింతలు కొడుతూ బాణసంచా కాల్చుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో యువతులు, మహిళలు తమ రంగు రంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.



తుంగతుర్తి : నూతన సంవత్సరం సందర్భంగా పూజలు చేస్తున్న భక్తులు



అర్వపల్లి : కేకును కట్ చేస్తున్న ఎంపీపీ మనీషావీరప్రసాద్

తుంగతుర్తిలో..

తుంగతుర్తి : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఇండ్ల ఎదుట నూతన ముగ్గులను అందంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఓరుగంటి సత్యనారాయణ, దాయం విక్రంరెడ్డి, గుడిపాటి సైదులు, ఆలయ చైర్మన్ వెంకటనారాయనగౌడ్, రాములు గౌడ్, సర్పంచ్‌లు తొట్ల శ్రీనివాస్‌గౌడ్, అజయ్, చర్లపల్లి మల్లమ్మసాయిలు, బమ్మరబోయిన శ్రీనివాస్, బాబా, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మద్దిరాలలో..

మద్దిరాల : నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో జాగృతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అలాగే వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిటాయిలు పంచుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నూతనకల్‌లో..

నూతనకల్ : మండల కేంద్రంలోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కందాళ దామోదర్‌రెడ్డి మాట్లాడారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్.ఎ.రజాక్, ఎల్మినేటి కృష్ణప్రశాంత్, చూడి లింగారెడ్డి, శ్రీరాంరెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, కొమ్మునాగేశ్వర్‌రావు, రేసు వెంకటేశ్వర్లు, మహేశ్వరం మల్లికార్జున్, తుంగతుర్తి విద్యాసాగర్, నరేష్, కొలగాని వెంకన్న ఉన్నారు.

అర్వపల్లిలో..

అర్వపల్లి : మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో యువత కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఇళ్ల ఎదుట రంగవల్లులు వేసి ఆడపడుచులు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీ మనీషావీరప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చి అధిక ప్రాధాన్యమిస్తున్న ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, కేజీబీవీ ప్రత్యేకాధికారి విజయశ్రీ, ఉపాధ్యాయ సిబ్బంది సరిత, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



నాగారం : పటాకులు కాలుస్తున్న యువతీ యువకులు



మద్దిరాల : కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న జాగృతి నాయకులు

మదినా యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత



గ్రామంలో అవగాహన కల్పిస్తున్న యూత్ సభ్యులు

నాగారం : మండల పరిధిలోని పసునూరు గ్రామ ఆవాసం శాంతినగర్‌లో మదీనా యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎస్.కె.జాని మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా గ్రామంలో అన్ని వీధులు, మురికి కాల్వలను యువతతో కలిసి శుభ్రం చేశామన్నారు. అలాగే గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎస్కె.ఖాసిం, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.షబీర్, కార్యదర్శి ఎస్.కె.నాగుల్‌మీరా, పాషా, రఫీ, సయ్యద్, సలీం, కాలియా, అక్బర్, బడేసాహెబ్, జాన్‌పాషా, ఆదీల్, అప్సర్, అబ్దుల్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

తాటి, ఈతచెట్లపై పన్ను రద్దు హర్షణీయం

నూతనకల్ : తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు తాటి, ఈత చెట్లపై పన్ను రద్దు చేయడం హర్షణీయమని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు తొట్ల ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం పోరాటాల ఫలితంగా ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావు పన్నును రద్దు చేసి గౌడ కులస్తులను ఆదుకుంటున్నామని చెప్పడం హర్షణీయమన్నారు. సమావేశంలో మొగుళ్ల వెంకన్న, కొల్లు శేఖర్, మల్లయ్య, ఉప్పలయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బొడ్డు స్నేహకు వైద్యచికిత్స నిమిత్తం రూ.30 వేల సీఎం సహాయనిధి చెక్కును సోమవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తన నివాసంలో బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కుంట్ల సురేందర్‌రెడ్డి, అర్వపల్లి ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య, గ్రామసర్పంచ్ జీడి వీరస్వామి, టీఆర్‌ఎస్ నాయకులు జీడి ఉపేందర్, సోనబోయిన వెంకన్న, ఎం.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే టీఆర్‌ఎస్ పార్టీలో చేరికలు



టీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు

నూతనకల్ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లు చేస్తున్న అభివృద్ధి పనులను చూసే టీఆర్‌ఎస్ పార్టీలో కార్యకర్తలు భారీగా చేరుతున్నారని టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కందాళ దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 50మంది కార్యకర్తలు టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా వ్యవసాయానిక 24గంటల విద్యుత్ ఇస్తూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎస్.ఎ.రజాక్, ఎల్మినేటి కృష్ణప్రశాంత్, సర్పంచ్ లింగాల పద్మారాములు, ఎంపీటీసీ గాడ్దుల అవిలయ్య, పసుల రవి, చూడి లింగారెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, శ్రీరాంరెడ్డి ఉన్నారు.

'నాప్‌కిన్స్‌ను ఉచితంగా అందజేయాలి'

నూతనకల్ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు నాప్‌కిన్స్ అందజేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు జి.నాగమణి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కేరళ రాష్ట్రంలో ఉన్న అక్కడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థినులకు షీపాడ్ పథకాన్ని ప్రవేశపెట్టి అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా షీపాడ్ పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ సమావేశంలో కళావతి, నర్సమ్మ, కమల తదితరులు ఉన్నారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి'

తిరుమలగిరి నమస్తేతెలంగాణ : ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి ప్రవీణ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వందరోజుల్లోనే వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని చెప్పి మాట తప్పిందని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జియోజకవర్గం అధ్యక్షుడు గణేష్ , రంజిత్ పాల్గొన్నారు.